# అభివృద్ధి కావాలా.. రాజకీయ రాద్ధాంతమా?



ఆసిఫాబాద్‌కు రూ.10 కోట్ల పర్యాటక నిధులు తెచ్చాం
కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు కొనసాగుతాయి
బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం మానుకోవాలి: సుగుణక్క


జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం



## ఆదిలాబాద్
## మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

గురువారం 20 ఆగస్టు 2026 పేజీలు : 8


ఆదిలాబాద్‌లో రచ్చకెక్కిన వర్గ విభేదాలు
రాష్ట్రస్థాయి నాయకుల ఎదుట వాగ్వాదం
అధిష్టానానికి తలనొప్పిగా మారిన వ్యవహారం

# కాంగ్రెస్‌లో కల్లోలం



**ఆదిలాబాద్**

ఆదిలాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలో వర్గవిభేదాలు తీవ్రస్థాయికి చేరాయి. ఉట్నూర్‌లో మూ డు రోజుల కిందట జరిగిన పీఏసీ సమావేశంలో నా యకుల మధ్య నివురుగప్పిన నిప్పులా ఉన్న వర్గపో రు భగ్గుమంది. ఎన్నో రోజులుగా నాయకులు ఒకరి పై ఒకరు అంతర్గతంగా దుమ్మెత్తి పోసుకుంటున్న పీఏసీ సమావేశంలో గ్రూపు విభేదాలు బహిర్గతమయ్యాయి. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ప్రభా వం అంతంత మాత్రంగానే ఉండగా.. నాయకుల మ ధ్య అంతర్గత పోరు పార్టీ అధిష్టానానికి తలనొప్పిగా మారింది. సమావేశంలో నియోజకవర్గ నాయకులు తిట్టుకోవడంతో నాయకులు మూతిమీద వేలేసుకున్నారు. ఒకరిపై మరొకరు వాగ్వాదానికి దిగడం, సోష ల్ మీడియాలో వైరల్‌గా మారడంతో చర్చనీయాంశమైంది. నాయకుల్లో క్రమశిక్షణ లోపించడంతోపాటు దిగజారుడు రాజకీయాలకు అద్దం పడుతున్నదని జ నం చర్చించుకుంటున్నారు.

# విద్యకు తొలి ప్రాధాన్యత... విద్యతోనే జీవితాల్లో మార్పు...



చెన్నూరు మండలం కిష్టంపేట గ్రామంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రూ.1.45 కోట్ల వ్యయంతో చేపట్టిన రెనోవేషన్ పనులు పూర్తికావడంతో నూతనంగా నిర్మించిన మొదటి అంతస్తును రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి,

# డబుల్ రిజిస్ట్రేషన్‌తో భూ మోసం

రెండు కేసుల్లో.. నలుగురు నిందితులు, నలుగురు అరెస్ట్
మావల సీఐ బీడీ ప్రేమ్ కుమార్
మావల పోలీస్ స్టేషన్ పరిధిలో ఒకే ప్లాట్‌ను రెండు సార్లు విక్రయించిన ఘటన

మావల సిఐ బిడి ప్రేమ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మావల పోలీస్ స్టేషన్ పరిధిలోని బట్టి సావర్గాం గ్రామంలో ఒకే ప్లాట్‌ను రెండు సార్లు రిజిస్ట్రేషన్ చేసి మోసానికి పాల్పడిన ఘటనపై ముగ్గురు వ్యక్తులపై కేసు న మోదు చేశారు.



# జీవో నెం. 97ను తక్షణమే రద్దు చేయాలి

### డిప్లొమా విద్య ప్రాధాన్యతను కాపాడాలి

### ఏఐఎస్‌బీ, పీడీఎస్‌యూ, ఎస్‌ఎఫ్‌ఐ విద్యార్థి సంఘాల నాయకులు



**మంచిర్యాల, 19, ఆగస్టు (ప్రజాజ్యోతి):** యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెం. 97ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నస్పూర్‌లోని పాలిటెక్నిక్ విద్యార్థులు చేపట్టిన శాంతియుత నిరసనకు ఏఐఎస్‌బీ, పీడీఎస్‌యూ ఎస్‌ఎఫ్‌ఐ విద్యార్థి సంఘాల నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకొచ్చిన శక్తి స్కీం, జీవో నెం. 97 కారణంగా పాలిటెక్నిక్ విద్యార్థుల విద్యా భవిష్యత్తు తీవ్రంగా ప్రభావితమవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. పాలిటెక్నిక్ డిప్లొమా పూర్తి చేసిన అనంతరం ఇంజినీరింగ్‌లో ఉన్నత విద్య అభ్యసించాలనుకునే విద్యార్థులకు తాజా నిర్ణయాల వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని మళ్లీ ఇంటర్మీడియట్ చదవాల్సిన పరిస్థితి ఏర్పడితే తమ విలువైన మూడు సంవత్సరాల విద్యా కాలం వృథా అయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ పేరుతో డిప్లొమా కోర్సులను ఐటీఐలు, ఏటీసీలతో అనుసంధానం చేయడం వల్ల డిప్లొమా విద్య ప్రాధాన్యత, ప్రత్యేకత దెబ్బతింటుందని అన్నారు. సాంకేతిక విద్యను బలోపేతం చేయాల్సిన ప్రభుత్వం డిప్లొమా విద్యను సాధారణ శ్రామిక శిక్షణ స్థాయికి తీసుకెళ్లే విధంగా నిర్ణయాలు తీసుకోవడం సరికాదన్నారు. స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ (ఎస్‌బీటీఈటీ) స్వతంత్రతను దెబ్బతీసే విధంగా జీవో నెం. 97 ఉందని పీడీఎస్‌యూ నాయకులు విమర్శించారు. పాలిటెక్నిక్ విద్యకు ప్రత్యేక గుర్తింపు, సాంకేతిక విద్యా ప్రమాణాలు, విద్యార్థుల ఉన్నత విద్య అవకాశాలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. జీవో నెం. 97ను వెంటనే రద్దు చేయాలని, పాలిటెక్నిక్ డిప్లొమా విద్య ప్రాధాన్యత, ప్రత్యేకతను కాపాడాలని, డిప్లొమా విద్యను ఐటీఐలు, ఏటీసీలతో అనుసంధానం చేసే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని, ఎస్‌బీటీఈటీ స్వతంత్రతను కాపాడాలని, డిప్లొమా విద్యార్థులకు ఇంజినీరింగ్‌లో ఉన్నత విద్య అభ్యసించే అవకాశాలను ఎలాంటి ఆటంకాలు లేకుండా కొనసాగించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తును ప్రభావితం చేసే నిర్ణయాలపై విద్యార్థి సంఘాలు, సాంకేతిక విద్యా నిపుణులతో ప్రభుత్వం చర్చించాలని కోరారు. విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటమాడవద్దని, తక్షణమే జీవో నెం. 97ను రద్దు చేసి పాలిటెక్నిక్ విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పాలిటెక్నిక్ విద్యార్థులను ఐక్యం చేసి మరింత పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్‌బీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ధీకొండ జతిన్ గౌడ్, కనుకుంట్ల సన్నీ గౌడ్, పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షులు సికిందర్, కే. కార్తీక్, ఏడీఐ జిల్లా కో-కన్వీనర్ విష్ణు ప్రసాద్‌తో పాటు పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

# సింగరేణి సంస్థ ఆస్తుల పరిరక్షణతో పాటు

### పకడ్బందీ బొగ్గు రవాణాలో సెక్యూరిటీ అండ్ ప్రొటెక్షన్ (ఎస్‌అండ్‌పీసీ) విభాగం కీలక పాత్ర

### శ్రీరాంపూర్ ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్ అధునాతన సెక్యూరిటీ చెక్‌పోస్ట్ క్యాబిన్ల ప్రారంభం



**మంచిర్యాల, 19, ఆగస్టు (ప్రజాజ్యోతి):** సింగరేణి సంస్థ ఆస్తుల పరిరక్షణతో పాటు పకడ్బందీ బొగ్గు రవాణాలో సెక్యూరిటీ అండ్ ప్రొటెక్షన్ (ఎస్‌అండ్‌పీసీ) విభాగం కీలక పాత్ర పోషిస్తోందని శ్రీరాంపూర్ ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్ అన్నారు. సెక్యూరిటీ సిబ్బంది సౌకర్యార్థం శ్రీరాంపూర్ ఏరియాలో ఏర్పాటు చేసిన అధునాతన సెక్యూరిటీ చెక్‌పోస్ట్ క్యాబిన్లను బుధవారం ఆయన ప్రారంభించారు. చెక్‌పోస్టుల వద్ద విధులు నిర్వహించే సెక్యూరిటీ సిబ్బంది ఎదుర్కొంటున్న ఇబ్బందులపై యూనియన్లు, సెక్యూరిటీ విభాగం నుంచి వచ్చిన వినతుల మేరకు సింగరేణి యాజమాన్యం అన్ని ఏరియాల్లోని వే బ్రిడ్జిలు, ఇతర లోడింగ్ పాయింట్ల వద్ద నూతన సెక్యూరిటీ క్యాబిన్లను మంజూరు చేసింది. ఇందులో భాగంగా శ్రీరాంపూర్ ఏరియాకు మొత్తం ఏడు క్యాబిన్లు కేటాయించారు. వీటిలో ఎస్‌ఆర్‌పీ-1 గనిలో రెండు, ఆర్కే-7 వే బ్రిడ్జి వద్ద ఒకటి, శ్రీరాంపూర్ ఓసీలో రెండు, ఎస్‌ఆర్‌పీ సీహెచ్‌పీలో ఒకటి చొప్పున ఆరు క్యాబిన్లు ఇప్పటికే సిద్ధమయ్యాయి. మరో క్యాబిన్ చెన్నూర్ సాండ్ బంకర్ వద్ద నిర్మాణంలో ఉంది. ఎస్‌ఆర్‌పీ-1 వే బ్రిడ్జి వద్ద ఏర్పాటు చేసిన రెండు అధునాతన క్యాబిన్లను జీఎం మునిగంటి శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ, శ్రీరాంపూర్ ఏరియా సెక్యూరిటీ విభాగానికి సింగరేణి వ్యాప్తంగా మంచి పేరుందని అన్నారు. ఉద్యోగుల సంక్షేమం, సౌకర్యాల కల్పనకు యాజమాన్యం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. గనుల పరిసరాల్లో ఉద్యోగుల కోసం రెస్ట్‌హాళ్లను సైతం నిర్మిస్తున్నట్లు చెప్పారు. భద్రతా సిబ్బంది విధుల్లో చెక్‌పోస్టులు ఎంతో కీలకమని, వారికి మెరుగైన సౌకర్యాలు కల్పించడం అభినందనీయమన్నారు. సింగరేణి కల్పించిన సదుపాయాలను సద్వినియోగం చేసుకుని సంస్థ ఆస్తుల పరిరక్షణకు మరింత నిబద్ధతతో పనిచేయాలని సెక్యూరిటీ సిబ్బందికి సూచించారు. శ్రీరాంపూర్ ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ జక్కారెడ్డి మాట్లాడుతూ గుర్తింపు సంఘం ప్రతినిధుల వినతి, జీఎం ప్రత్యేక చొరవతోనే నూతన సెక్యూరిటీ పోస్టుల ఏర్పాటు జరిగిందన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఓటూ జీఎం కృష్ణ ప్రసాద్, గుర్తింపు సంఘం బ్రాంచి సెక్రటరీ బాజీ సైదా, ఏరియా ఇంజనీర్ సురేష్, ఎస్‌ఆర్‌పీ గ్రూప్ ఏజెంట్ రవికుమార్, ఆర్కే-7 గ్రూప్ ఇంజనీర్ మురళి, గుర్తింపు సంఘం ప్రతినిధులు ముస్కె సమ్మయ్య, మోతుకూరి కొమురయ్య, నర్సింగరావు, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ జక్కారెడ్డి, ఎస్‌అండ్‌పీసీ పిట్ సెక్రటరీ మల్లికార్జున్, ఎస్‌అండ్‌పీసీ సిబ్బంది, ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పీఏఎస్‌సీ నూతన పాలకవర్గానికి ఆర్డర్ కాపీలు అందజేత



**మంచిర్యాల, 19, ఆగస్టు (ప్రజాజ్యోతి):** మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఆదేశాల మేరకు లక్షెట్టిపేట్ మండలానికి సంబంధించిన పీఏఎస్‌సీ నూతనంగా ఎన్నికైన చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్లకు ఆర్డర్ కాపీలను మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు అందజేశారు. ఈ సందర్భంగా సురేఖ ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ మంచిర్యాల పీఏఎస్‌సీ చైర్మన్‌గా ఎన్నికైన మాధవ రపు రాజేశ్వరరావుకు, వైస్ చైర్మన్‌గా ఎన్నికైన శ్రీపతి మల్లేష్‌తో పాటు నూతన డైరెక్టర్లకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. నూతన పాలకవర్గం రైతుల సంక్షేమానికి కృషి చేస్తూ పీఏఎస్‌సీ అభివృద్ధికి పాటుపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్పొరేటర్ తూముల నరేష్, మంచిర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ రామగిరి బానేష్, వైస్ చైర్మన్ జాలే రాయలింగు, కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మంచిర్యాల కోదండ రామాలయంలో నేటి నుంచి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ప్రవచనాలు



**మంచిర్యాల, 19, ఆగస్టు (ప్రజాజ్యోతి):** ఆర్యవైశ్యుల కులదైవం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జీవిత చరిత్ర, ఆధ్యాత్మిక సందేశాలపై మూడు రోజుల ప్రవచన కార్యక్రమం గురువారం నుంచి శనివారం వరకు మంచిర్యాల గౌతమి నగర్‌లోని శ్రీ కోదండ రామాలయంలో నిర్వహించనున్నారు. ప్రముఖ ప్రవచనకర్త, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఉపాసకురాలు డాక్టర్ శ్రీమతి పొలమడ సత్య దీప ఆధ్వర్యంలో ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ప్రోగ్రాం చైర్మన్, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అడ్మినిస్ట్రేషన్ వైస్ ప్రెసిడెంట్ సిరిపురం రాజేష్, కో-చైర్మన్ ముక్త శ్రీనివాస్, ఆర్గనైజర్లు కేశెట్టి వంశీకృష్ణ, కాచం సతీష్ తెలిపారు. మూడు రోజుల పాటు జరిగే ఈ ప్రవచనాల్లో శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి జీవిత చరిత్రతో పాటు సమాజానికి అమ్మవారు అందించిన సందేశాలను వివరించనున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. కార్యక్రమానికి సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని తెలిపారు. ప్రతిరోజూ ప్రవచన కార్యక్రమం అనంతరం భక్తులకు విందు ఏర్పాటు చేయనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. మంచిర్యాల పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల ఆర్యవైశ్యులు, భక్తజనులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

## మెడికల్ బోర్డు ప్రతి నెల నిర్వహించాలి..

## అలియాస్ పేర్ల సమస్య పరిష్కరించాలి

డిపెండెంట్ ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకున్న 2 వేల మందికి న్యాయం చేయాలి

అలియాస్ పేర్లతో ఇబ్బంది పడుతున్న యువతకు ఉద్యోగాలు కల్పించే వరకు పోరాటం

తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత





**మంచిర్యాల, 19, ఆగస్టు (ప్రజాజ్యోతి):** సింగరేణి కార్మికుల డిపెండెంట్ ఉద్యోగాల విషయంలో దరఖాస్తు చేసుకున్న సుమారు 2 వేల మంది అభ్యర్థులకు న్యాయం జరిగే వరకు ప్రతి నెల మెడికల్ బోర్డు నిర్వహించాలని తెలంగాణ రక్షణ సేన చీఫ్, మాజీ ఎంపీ కల్వకుంట్ల కవిత బుధవారం డిమాండ్ చేశారు. డిపెండెంట్ ఉద్యోగాల కోసం మెడికల్ బోర్డు ఏర్పాటు చేయాలని తెలంగాణ రక్షణ సేన, హెచ్ఎంఎస్ చేసిన డిమాండ్లకు ప్రభుత్వం గత నెలలో స్పందించినప్పటికీ, ఒక్క నెల మాత్రమే బోర్డు ఏర్పాటు చేసి ఈ నెలలో కొనసాగించకపోవడం సరికాదన్నారు. డిపెండెంట్ ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకున్న 2 వేల మంది అభ్యర్థుల అప్లికేషన్లు పూర్తయ్యే వరకు ప్రతి నెల మెడికల్ బోర్డు నిర్వహించాల్సిందేనని హెచ్ఎంఎస్, తెలంగాణ రక్షణ సేన తరఫున డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. కేవలం ఒక్క నెల మెడికల్ బోర్డు నిర్వహించి నిలిపివేస్తే ఊరుకునేది లేదని ఆమె స్పష్టం చేశారు. అన్‌ఫిట్ కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి అభ్యర్థికి న్యాయం చేయడంతో పాటు, వారి వారసులకు డిపెండెంట్ ఉద్యోగాలు వచ్చే వరకు పోరాటం కొనసాగిస్తామని అన్నారు. అలాగే సింగరేణి కార్మికులు, వారి వారసులను ఇబ్బందులకు గురిచేస్తున్న అలియాస్ పేర్ల సమస్యను కూడా ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కవిత కోరారు. అలియాస్ పేర్ల కారణంగా ఉద్యోగాలు రాక ఇబ్బందులు పడుతున్న యువత నిరాహార దీక్ష చేపడితే, వారి సమస్యను పరిష్కరించాల్సింది పోయి దీక్షను విరమింపజేయడం సరికాదన్నారు. ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్న కూనంనేని సాంబశివరావు అలియాస్ పేర్ల సమస్యపై నిరాహార దీక్ష చేపట్టిన యువతకు ఎలాంటి హామీ ఇచ్చారో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. వారికి రావాల్సిన హక్కులు, ఉద్యోగాలు ఇప్పించే బాధ్యత తీసుకుంటారా లేదా అన్నది చెప్పాలని అన్నారు. గతంలో అలియాస్ ఉద్యోగాల విషయంలో అన్ని యూనియన్ల నుంచి అఫిడవిట్లు సమర్పించేందుకు అవకాశం ఉన్నప్పటికీ, కూనంనేని సాంబశివ రావు ఆ విషయంలో వెనుకంజ వేశారని ఆరోపించారు. ఇప్పుడు అదే సమస్యపై నిరాహార దీక్ష చేస్తున్న యువమిత్రుల దీక్షను విరమింపజేయడం ద్వంద్వ వైఖరికి నిదర్శనమని విమర్శించారు. ఈ వైఖరిని సింగరేణి కార్మికులు, యువత గమనిస్తున్నారని అన్నారు. అలియాస్ పేర్లతో ఉద్యోగాలు రాక ఇబ్బందులు పడుతున్న యువత చేస్తున్న పోరాటానికి హెచ్ఎంఎస్, తెలంగాణ రక్షణ సేన పూర్తి మద్దతు ప్రకటిస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని అలియాస్ పేర్ల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు, డిపెండెంట్ ఉద్యోగాల కోసం ప్రతి నెల మెడికల్ బోర్డు నిర్వహించాలని కవిత డిమాండ్ చేశారు.

# విద్యకు తొలి ప్రాధాన్యత... విద్యతోనే జీవితాల్లో మార్పు....

### విద్యా వసతుల అభివృద్ధికి అన్ని విధాలా సహకారం

### మంత్రి వివేక్, ఎంపీ వంశీకృష్ణ






**మంచిర్యాల, 19, ఆగస్టు (ప్రజాజ్యోతి):** చెన్నూరు మండలం కిష్టంపేట గ్రామంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రూ.1.45 కోట్ల వ్యయంతో చేపట్టిన రెనోవేషన్ పనులు పూర్తికావడంతో నూతనంగా నిర్మించిన మొదటి అంతస్తును రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల అభివృద్ధి పనులను పరిశీలించి, విద్యార్థులకు అందుతున్న వసతులపై వివరాలు తెలుసుకున్నారు. కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే కళాశాలకు విశాఖ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా బోర్‌వెల్ ఏర్పాటు చేయించినందుకు మంత్రి వివేక్ వెంకటస్వామికి కృతజ్ఞతలు తెలిపారు. కళాశాల పరిస్థితి బాగాలేదని తెలుసుకున్న వెంటనే మంత్రి స్పందించి, అభివృద్ధి పనులు చేపట్టేందుకు ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. మంత్రి చొరవతో కళాశాల రూపురేఖలు మారడంతో పాటు విద్యార్థులకు మెరుగైన వసతులు అందుబాటులోకి వచ్చాయని పేర్కొన్నారు. కళాశాల అభివృద్ధికి సహకరించిన మంత్రి వివేక్, ఎంపీ వంశీకృష్ణకు ధన్యవాదాలు తెలిపారు.

**విద్యకు అత్యంత ప్రాధాన్యత: మంత్రి వివేక్.....**

మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ.. తన నియోజకవర్గంలో విద్యకు మొట్టమొదటి ప్రాధాన్యత ఇస్తూ కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. విద్యా రంగం అభివృద్ధికి అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందించేందుకు తాము ఎల్లప్పుడూ ముందుంటామని హామీ ఇచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులకు మెరుగైన విద్యా వసతులు కల్పించడం ద్వారా వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేయాలన్నదే తమ లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. విద్యార్థులు తమకు అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

**విద్యతోనే జీవితాల్లో మార్పు: ఎంపీ వంశీకృష్ణ...**

పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ.. కాకా వెంకటస్వామి, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా విద్యకు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. విద్యతోనే జీవితాల్లో గణనీయమైన మార్పు తీసుకురావచ్చని, విద్యార్థులకు నాణ్యమైన విద్యా వసతులు కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని అన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని, ప్రభుత్వ విద్యా సంస్థలను మరింత బలోపేతం చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని ఎంపీ వంశీకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఏకలవ్య గురుకులాల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ

### విద్య, వసతులపై నిర్లక్ష్యానికి తావులేదు..

### విద్యార్థుల భవిష్యత్తుపై ప్రత్యేక దృష్టి: కలెక్టర్ కె.హరిత



**ఆసిఫాబాద్ ప్రతినిధి ఆగస్టు 19 (ప్రజాజ్యోతి)** ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ కె.హరిత తెలిపారు. బుధవారం కాగజ్‌నగర్‌లోని ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాలలో నిర్వహణ కమిటీ సమావేశానికి హాజరైన ఆమె.. పాఠశాల విద్యా ప్రమాణాలు, వసతులు, విద్యార్థుల హాజరు, భోజన సదుపాయాలపై సమీక్షించారు. మారుమూల ప్రాంతాల నుంచి వచ్చే గిరిజన విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఏకలవ్య గురుకులాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని కలెక్టర్ పేర్కొన్నారు. స్టేట్ సిలబస్ నుంచి సీబీఎస్ఈ సిలబస్‌కు మారుతున్న నేపథ్యంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆంగ్ల మాధ్యమంలో సులభంగా అర్థమయ్యే రీతిలో బోధన అందించాలని ఆదేశించారు. విద్యార్థుల హాజరుపై అధ్యాపకులు నిరంతరం నిఘా పెట్టాలని, గైర్హాజరుకు కారణాలను తెలుసుకుని అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి ప్రత్యేక తరగతులు నిర్వహించడంతో పాటు మాతృభాష నుంచి ఆంగ్ల మాధ్యమానికి సులభంగా మారేలా ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని స్పష్టం చేశారు. విద్యార్థుల ఆరోగ్యం, ఆహారంపై రాజీ వద్దు విద్యార్థుల ఆరోగ్యంపై సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. అనారోగ్యంతో బాధపడుతున్న విద్యార్థులను గుర్తించి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. మెనూ ప్రకారం పోషక విలువలతో కూడిన ఆహారాన్ని సకాలంలో అందించాలని ఆదేశించారు. పాఠశాలలో అవసరమైన మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గురుకులం సమగ్ర అభివృద్ధికి అధికారులు, అధ్యాపకులు, సిబ్బంది, నిర్వహణ కమిటీ సభ్యులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ కె.హరిత స్పష్టం చేశారు.సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి సచ్చిదానందచారి, పాఠశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, విద్యార్థులు, నిర్వహణ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన పాలకవర్గం రైతుల సంక్షేమానికి కృషి చేస్తూ పీఏసీఎస్ అభివృద్ధికి తోడ్పడాలి

### జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు

### మంచిర్యాల పీఏసీఎస్ నూతన పాలకవర్గానికి ఆర్డర్ కాపీలు అందజేత



**మంచిర్యాల, 19, ఆగస్టు (ప్రజాజ్యోతి):** నూతన పాలకవర్గం రైతుల సంక్షేమానికి కృషి చేస్తూ పీఏసీఎస్ అభివృద్ధికి తోడ్పడాలని మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు కోరారు . మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఆదేశాల మేరకు మంచిర్యాల పీఏసీఎస్ నూతనంగా ఎన్నికైన చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్లకు ఆర్డర్ కాపీలను మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు అందజేశారు. ఈ సందర్భంగా పీఏసీఎస్ చైర్మన్‌గా ఎన్నికైన మాధవరపు రాజేశ్వరరావుకు, వైస్ చైర్మన్‌గా ఎన్నికైన శ్రీపతి మల్లేష్‌తో పాటు నూతన డైరెక్టర్లకు సురేఖ ప్రేమ్ సాగర్ రావు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. నూతన పాలకవర్గం రైతుల సంక్షేమానికి కృషి చేస్తూ పీఏసీఎస్ అభివృద్ధికి తోడ్పడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్పొరేటర్ తూముల నరేష్, మంచిర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ రామగిరి బానేష్, వైస్ చైర్మన్ జాలె రాయలింగు, కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దేశ ఇంధన భద్రతకు బొగ్గుతో పాటు పునరుత్పాదక విద్యుత్‌లోనూ సింగరేణి కృషి

### మరో నాలుగు దశాబ్దాల పాటు థర్మల్ విద్యుత్‌కు డిమాండ్ ఉండొచ్చు

### రాష్ట్ర విద్యుత్ అవసరాల కోసం జెన్‌కో, ట్రాన్స్‌కోతో కలిసి సమష్టిగా ముందుకు

### భారత ఇంధన భద్రతకు అధిక మొత్తంలో బొగ్గు అందించేందుకు సింగరేణి ప్రణాళికలు

### ఇండియన్ ఎనర్జీ సమ్మిట్ అండ్ ఎక్స్‌పో గోష్టిలో సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి






**మంచిర్యాల, 19, ఆగస్టు (ప్రజాజ్యోతి):** దేశ ఇంధన భద్రతకు అవసరమైన బొగ్గును తగినంతగా అందించడంతో పాటు పునరుత్పాదక విద్యుత్ రంగంలోనూ సింగరేణి తనవంతు కృషి చేస్తోందని సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి తెలిపారు. హైదరాబాద్‌లో జరుగుతున్న ఇండియన్ ఎనర్జీ సమ్మిట్ అండ్ ఎక్స్‌పోలో భాగంగా బుధవారం నిర్వహించిన 'భారత ఇంధన భద్రత--విద్యుత్ ఉత్పత్తి' అంశంపై జరిగిన గోష్టిలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ రంగ సంస్థగా సింగరేణి దశాబ్దాలుగా దేశ ఇంధన అవసరాలకు అనుగుణంగా బొగ్గును అందిస్తూ కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్ర విద్యుత్ అవసరాలను తీర్చేందుకు తెలంగాణ జెన్‌కో, ట్రాన్స్‌కో సంస్థలతో కలిసి సింగరేణి సమష్టిగా ముందుకు సాగుతోందన్నారు. సంస్థ వ్యాపార విస్తరణలో భాగంగా థర్మల్ విద్యుత్, సోలార్ విద్యుత్‌తో పాటు క్రిటికల్ మినరల్స్ రంగాల్లోకి కూడా అడుగుపెట్టిందని వివరించారు. దేశంలో బొగ్గు ఆధారిత థర్మల్ విద్యుత్‌కు మరో నాలుగు దశాబ్దాల పాటు డిమాండ్ కొనసాగే అవకాశం ఉందని డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి పేర్కొన్నారు. అందువల్ల భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని సింగరేణి బొగ్గు ఉత్పత్తిని మరింత పెంచేందుకు ప్రణాళికలు రూపొందిస్తోందన్నారు. అదే సమయంలో పునరుత్పాదక ఇంధన రంగంలోనూ సంస్థ తన బాధ్యతను సమర్థంగా నిర్వహిస్తూ ఇంధన రంగంలో సమతుల్య అభివృద్ధికి కృషి చేస్తుందని తెలిపారు. ఈ గోష్టికి ప్రొఫెసర్ పవన్ కుమార్ పరనంది సమన్వయకర్తగా వ్యవహరించారు. ఎనర్జీ సమ్మిట్‌కు తెలంగాణ ఇంధన శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ నవీన్ మిట్టల్ హాజరయ్యారు. ప్యానెల్ డిస్కషన్‌లో సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతితో పాటు తెలంగాణ పవర్ జనరేషన్ కార్పొరేషన్ సీఎండీ డాక్టర్ ఎస్. హరీష్, రాజస్థాన్ రాజ్య విద్యుత్ ఉత్పాదన నిగం లిమిటెడ్ సీఎండీ దేవేంద్ర శృంగి, ఎన్టీపీసీ సౌత్ రీజినల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అజయ్ శర్మ, గ్రిడ్‌కో లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సత్యప్రియ రథ్, ఒడిశా పవర్ జనరేషన్ కార్పొరేషన్ లిమిటెడ్ ఎండీ కేదార్ రంజన్ పాండు, ఛత్తీస్‌గఢ్ స్టేట్ పవర్ జనరేషన్ కంపెనీ లిమిటెడ్ ఎండీ సంజీవ్ కుమార్ కటియార్ తదితరులు పాల్గొన్నారు.

## కుక్కల బెడదతో ప్రజలు, విద్యార్థుల అవస్థలు.



**మందమర్రి , ఆగస్టు 19(ప్రజాజ్యోతి ):** పట్టణంలోని శ్రీకృష్ణ ఫంక్షన్ హాల్ నుంచి జడ్పీ ఉన్నత పాఠశాల వైపు వెళ్లే ప్రధాన మార్గంలో కుక్కలు గుంపులుగా సంచరిస్తుండటంతో విద్యార్థులు, తల్లిదండ్రులు, స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ఉదయం, సాయంత్రం పాఠశాల సమయాల్లో కుక్కలు రోడ్లపైకి రావడంతో విద్యార్థులు భయాందోళనలకు గురవుతున్నారని స్థానికులు చెబుతున్నారు.పాఠశాలకు నడిచి వెళ్లే చిన్నారులు, ద్విచక్ర వాహనాలపై రాకపోకలు సాగించే ప్రజలకు కుక్కల సంచారం ఇబ్బందిగా మారింది.ఒక్కసారిగా కుక్కలు వెంటపడే పరిస్థితి ఏర్పడితే ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు.ఇప్పటికే పలుచోట్ల వీధి కుక్కల బెడదతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, సంబంధిత అధికారులు ఈ మార్గంపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరుతున్నారు. కుక్కలను నియంత్రించడంతో పాటు, వాటి సంచారానికి కారణమవుతున్న చెత్తాచెదారం, ఆహార వ్యర్థాలను తొలగించేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకుని అధికారులు వెంటనే స్పందించి, సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు కోరుతున్నారు.

## బతుకమ్మ ఘాట్‌కు శంకుస్థాపన



**రామకృష్ణాపూర్, ఆగస్టు 19 (ప్రజా జ్యోతి):** క్యాతనపల్లి మునిసిపాలిటీ 5వ వార్డు అమరవాదిలో రూ.5 లక్షల జనరల్ ఫండ్‌తో నిర్మించనున్న బతుకమ్మ ఘాట్ పనులకు రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రాజీవ్ చౌక్ నుంచి అమరవాది వరకు కాంగ్రెస్ నాయకులు, కౌన్సిలర్లు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గత పదేళ్లలో క్యాతనపల్లి అభివృద్ధి కుంటుపడిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మునిసిపాలిటీ అభివృద్ధికి సుమారు రూ.100 కోట్లతో వివిధ పనులు చేపట్టామని తెలిపారు. రహదారులు, డ్రైనేజీలు, తాగునీరు, మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నామని పేర్కొన్నారు.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మను మహిళలు ఘనంగా నిర్వహించుకునేందుకు ఘాట్ నిర్మిస్తున్నామని మంత్రి తెలిపారు. రాజకీయాలకు అతీతంగా ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి క్యాతనపల్లిని ఆదర్శ మునిసిపాలిటీగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు వొడ్నాల శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు పల్లె రాజు, కౌన్సిలర్లు దాముక శిరీష-రమేష్, భీమ మల్లేష్, కూతురు ప్రభాకర్, మాజీ చైర్మన్ జంగం కళ, వైస్ చైర్మన్ సాగర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ పనాస రాజు, అబ్దుల్ అజీజ్, గోపతి బానేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

## తెలంగాణ మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మిక సంఘం అధ్యక్షుడు దేవి సత్యం



**మంచిర్యాల, 19, ఆగస్టు (ప్రజాజ్యోతి):** తెలంగాణ మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మిక సంఘం అధ్యక్షుడు దేవి సత్యం ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు బుధవారం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ను కలిసి తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ప్రతి సంవత్సరం కార్మికులకు అందించే సబ్బులు, నూనెలు, చెప్పులు, బట్టలు, రెయిన్‌కోట్లు, అలాగే 60 సంవత్సరాలు పైబడిన, అనారోగ్యానికి గురైన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యుల పేర్లను నమోదు చేసే అంశాలను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. కార్మికులకు సబ్బులు, నూనెలు ఎప్పుడు అవసరమైతే అప్పుడు ఇవ్వడం జరుగుతుందని కమిషనర్ సానుకూలంగా స్పందించినట్లు దేవి సత్యం తెలిపారు. చెప్పులు, బట్టల కోసం డిసెంబర్ వరకు వేచి చూడాల్సి ఉంటుందని, కౌన్సిల్ సమావేశంలో ఆమోదం పొందిన అనంతరం వాటిని అందజేస్తామని కమిషనర్ వివరించినట్లు చెప్పారు. రెయిన్‌కోట్లను ప్రతి ఒక్క మున్సిపల్ కార్మికుడికి మరో నాలుగు రోజుల్లో అందజేస్తామని కమిషనర్ హామీ ఇచ్చినట్లు తెలిపారు. అదేవిధంగా 60 సంవత్సరాలు పైబడిన, అనారోగ్యానికి గురైన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యుల పేర్లను నమోదు చేసేందుకు సంబంధించిన ప్రతిపాదనలను ఇప్పటికే సీడీఎంఏకు పంపించినట్లు కమిషనర్ వెల్లడించారు. సీడీఎంఏ నుంచి ఆమోదం వచ్చిన వెంటనే కార్మికుల కుటుంబ సభ్యుల పేర్లను నమోదు చేస్తామని కార్మికుల సమక్షంలో కమిషనర్ స్పష్టం చేసినట్లు దేవి సత్యం తెలిపారు. కాగా, కొంతమంది నాయకులు కార్మికులను తప్పుదోవ పట్టించే విధంగా ప్రకటనలు చేస్తున్నారని ఆయన అన్నారు. ఆగస్టు 15న రెయిన్‌కోట్లు తీసుకొచ్చి కొంతమంది కార్మికులకు చూపించి, రెయిన్‌కోట్లు పంపిణీ చేసినట్లు స్టేట్‌మెంట్లు ఇచ్చుకున్నారని పేర్కొన్నారు. అయితే వాస్తవంగా ప్రతి ఒక్క కార్మికుడికి రెయిన్‌కోట్ అందించాల్సి ఉందని, కమిషనర్ ఇచ్చిన హామీ మేరకు మరో నాలుగు రోజుల్లో పంపిణీ జరగనుందని తెలిపారు. కాబట్టి కార్మికులందరూ వాస్తవ పరిస్థితిని అర్థం చేసుకోవాలని, తప్పుదోవ పట్టించే ప్రచారాలను నమ్మవద్దని దేవి సత్యం కోరారు. మున్సిపల్ కార్మికులకు రావాల్సిన సౌకర్యాలను సకాలంలో అందించడంతో పాటు, వయసు పైబడిన మరియు అనారోగ్యంతో ఉన్న కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యుల పేర్ల నమోదు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన కోరారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సంఘం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

# ఎస్సీ సంక్షేమ సంఘాన్ని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేయాలి

## అంబేద్కర్ ఆశయాల సాధనకు సమిష్టిగా పోరాడాలి

## ఎస్సీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె. నర్సింగ్



**మంచిర్యాల, 19, ఆగస్టు (ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లాలోని ప్రతి గ్రామం, మండలం, పట్టణ ప్రాంతాల్లో ఎస్సీ సంక్షేమ సంఘం కమిటీలను ఏర్పాటు చేసి సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె. నర్సింగ్ పిలుపునిచ్చారు. బుధవారం మంచిర్యాల పట్టణంలోని ఆర్కే-–6 బాలాజీ స్కూల్లో ఎస్సీ సంక్షేమ సంఘం జిల్లా ముఖ్యుల సమావేశం మంచిర్యాల నియోజకవర్గ అధ్యక్షులు, 4వ డివిజన్ కార్పొరేటర్ గుమ్మడి శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి జె. నర్సింగ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, సంఘంలో ఒక్కరు ఉన్నా, ఎక్కడ ఉన్నా సంఘ నిర్మాణాన్ని పటిష్టం చేస్తూ తమకు జరుగుతున్న అన్యాయాలపై పోరాటాలను కొనసాగించాలని నర్సింగ్ అన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాల సాధన కోసం చేపట్టే ఉద్యమాల్లో ప్రతి ఒక్కరూ ముందుండాలని, భవిష్యత్ కార్యక్రమాల్లో సమిష్టిగా పనిచేస్తూ సంఘాన్ని జిల్లావ్యాప్తంగా బలోపేతం చేయాలని కోరారు. కరెన్సీ నోట్లపై డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రాన్ని ముద్రించాలని ఆయన డిమాండ్ చేశారు. భవిష్యత్ తరాలకు అంబేద్కర్ జీవిత చరిత్ర, ఆయన చేసిన పోరాటాలు, త్యాగాలను అందించేందుకు విద్యార్థుల పాఠ్యపుస్తకాల్లో అంబేద్కర్ జీవిత చరిత్రను ప్రత్యేక సబ్జెక్టుగా చేర్చాలని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను కోరారు. కార్పొరేటర్ గుమ్మడి శ్రీనివాస్ మాట్లాడుతూ, సమాజంలో జరుగుతున్న వివిధ సంఘటనలపై సంఘాన్ని వేదికగా చేసుకుని పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సంఘం బలోపేతం కోసం ప్రతి ఒక్కరూ సభ్యత్వం పొందడంతో పాటు జిల్లావ్యాప్తంగా సంఘాన్ని విస్తరించేలా కృషి చేయాలని కోరారు. ఈ సమావేశం లో జిల్లా నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎస్సీ సంక్షేమ సంఘం మంచిర్యాల జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా జిల్లా గౌరవ అధ్యక్షులుగా గుమ్మడి శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులుగా కే. వినయ్ ప్రశాంత్, ప్రధాన కార్యదర్శిగా మామిడి నాగరాజు, కార్యదర్శిగా భోగి శంకర్, జిల్లా సోషల్ మీడియా ఇన్‌చార్జిగా జాగిరి రాజేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో యూత్ జిల్లా అధ్యక్షులు బింగి సదానందం, సంక్షేమ సంఘం జిల్లా, నియోజకవర్గ నాయకులు డి. మురళి, పి. సారయ్య, ఎం. శ్యాముల్, కే. వినయ్ ప్రశాంత్, పి. కిరణ్ కుమార్, ఏ. కాంతయ్య బి. శంకర్, ఎం. నాగరాజు, జె. రాజేష్, ఎం. భీమయ్య, డి. రత్నయ్య, డి. వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# తాండూర్ లో ఆదివాసీల బంధు విజయవంతం



**తాండూర్, ఆగస్టు 19 :** ప్రజా జ్యోతి పోలీస్ ఉద్యోగ నియామకాల్లో ఆదివాసీలకు జరిగిన అన్యాయాన్ని నిరసిస్తూ, రాజ్యాంగ బద్ధ హక్కుల సాధన కోసం ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసీ సంఘాలు, తుడుందెబ్బ నాయకులు ఇచ్చిన బంద్ పిలుపులో భాగంగా బుధవారం మంచిర్యాల జిల్లా తాండూర్ మండలంలో చేపట్టిన బంద్ విజేయవంతమయ్యింది. ఈ బంద్ కారణంగా మండలంలో సాధారణ జనజీవనం, వర్తక వాణిజ్య వ్యాపార సంస్థలు, విద్యాసంస్థల నిర్వహణ ప్రభావితమైంది. ఈ సందర్భంగా ఆదివాసి సంఘాల, తుడుందెబ్బ నాయకులు బంద్‌ను పర్యవేక్షించారు. అనంతరం ఆదివాసీ హక్కుల పోరాట సమితి తాందూర్ మండల అధ్యక్షుడు యపాల సమ్మయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గడ్డం మణికుమార్, జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు కుర్సెంగ బాపురావు మాట్లాడుతూ పోలీస్ ఉద్యోగ నియామకాల్లో స్థానిక ఆదివాసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని అన్నారు.

# 105 మస్టర్లు పూర్తి చేయని ఆర్కే-7 ఉద్యోగులకు కౌన్సెలింగ్

**విధులకు క్రమం తప్పకుండా హాజరుకావాలి..**

**లేకుంటే కఠిన చర్యలు తప్పవు**



**మంచిర్యాల, 19, ఆగస్టు (ప్రజాజ్యోతి):** గడిచిన ఏడు నెలల్లో 105 మస్టర్లు పూర్తి చేయని ఆర్కే-7 గని ఉద్యోగులకు బుధవారం గని పరిధిలో కౌన్సెలింగ్ నిర్వహించారు. ఆర్కే-7 గని మేనేజర్ తిరుపతి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఈ ఏడాది జనవరి 1 నుంచి జూలై 31 వరకు 105 మస్టర్లు పూర్తి చేయని 120 మంది ఉద్యోగులను పిలిపించారు. వీరిలో సుమారు 70 మంది ఉద్యోగులు కౌన్సెలింగ్‌కు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఒక్కో ఉద్యోగి ఇప్పటివరకు చేసిన మస్టర్ల వివరాలతో పాటు దీర్ఘకాలికంగా విధులకు గైర్హాజరు కావడానికి గల కారణాలను అధికారులు అడిగి తెలుసుకున్నారు. నిర్దేశిత మస్టర్లు పూర్తి చేయకుండా విధులకు గైర్హాజరవుతున్న నేపథ్యంలో ఎదురయ్యే పరిణామాలను ఉద్యోగులకు వివరించారు. కంపెనీ తాజా ఉత్తర్వుల ప్రకారం ప్రతి ఉద్యోగి తమకు కేటాయించిన విధులను కచ్చితంగా నిర్వహించాలని సూచించారు. విధులకు క్రమం తప్పకుండా హాజరుకాకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని, అవసరమైతే ఉద్యోగం నుంచి డిస్మిస్ అయ్యే పరిస్థితులు కూడా ఉంటాయని హెచ్చరించారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఒకసారి ఉద్యోగం కోల్పోతే సంస్థలో తిరిగి చేరే అవకాశం చాలా కష్టమని అధికారులు స్పష్టం చేశారు. రానున్న మూడు నెలల్లో తప్పనిసరిగా 20 మస్టర్లకు పైగా విధులు నిర్వహిస్తామని ఉద్యోగుల నుంచి హామీ పత్రాలపై సంతకాలు తీసుకున్నారు. ఇకపై క్రమం తప్పకుండా విధులకు హాజరై సంస్థ అభ్యున్నతికి సహకరించాలని దిశానిర్దేశం చేశారు. ఉద్యోగులు విధులకు హాజరుకాకపోవడం వల్ల ఆర్థికంగా వారికే కాకుండా సంస్థకు కూడా నష్టం కలుగుతుందని అధికారులు పేర్కొన్నారు. ఉద్యోగం చేస్తేనే ఇంటా బయట గౌరవం ఉంటుందనే విషయాన్ని గుర్తించి, ఇకనైనా బాధ్యతగా విధులకు హాజరై సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గని మేనేజర్ సంపత్, సంక్షేమ అధికారి సంతన్, పిట్ సెక్రటరీ సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## సబ్ స్టేషన్ స్థలాన్ని పరిశీలించిన విద్యుత్ శాఖ అధికారులు



**నేరడిగొండ, ఆగస్టు 19 ( ప్రజాజ్యోతి ):** మండలంలోని కుప్టి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న విద్యుత్ సబ్ స్టేషన్ స్థలాన్ని బుధవారం రోజున జిల్లా అధికారులు, గ్రామ పెద్దలతో కలిసి పరిశీలించారు. సబ్ స్టేషన్ నిర్మాణానికి అవసరమైన భూమిని క్షేత్రస్థాయిలో కొలతలు వేసి పూర్తిస్థాయిలో పరిశీలన జరిపారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండింగ్ ఇంజనీర్ జాదవ్ సుభాష్, ఆదిలాబాద్ డివిజనల్ ఇంజనీర్ కే. నాగార్జున, డీఈ (కన్స్ట్రక్షన్) యు. ప్రభాకర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సివిల్ పి. జనార్ధన్ పాల్గొన్నారు. అలాగే గ్రామ సర్పంచ్ అగ్గిమల్ల గోదావరి-లస్మన్న, మాజీ జెడ్పీటీసి గడ్డం భీమ్ రెడ్డి, మండల బిఆర్ఎస్ కన్వీనర్ అల్లూరి శివారెడ్డితో పాటు పలువురు స్థానిక నాయకులు, గ్రామస్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## దుప్పట్ల పంపిణీ



**సోన్, ఆగష్టు 19(ప్రజా జ్యోతి):** సోన్ మండల్ ఫోటో వీడియో గ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొండాపూర్‌లోని బాలసదరం లో మానసిక వికలాంగులకు 22 దుప్పట్లు మరియు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సోన్ మండల్ అధ్యక్షులు అంకం సురేష్, కోశాధికారి పడిగెల నర్సయ్య, ఉపాధ్యక్షులు ఆకుల గంగాధర్, సభ్యులు అఖిల్, శేఖర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎంపీడీవోను సన్మానించిన కాంగ్రెస్ నేతలు



**నేరడిగొండ, ఆగస్టు 19 (ప్రజా జ్యోతి):** నేరడిగొండ మండల నూతన ఎంపీడీవోగా గంగాసాగర్ రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నేరడిగొండ మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఏలేటి రాజశేఖర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి గంగాసాగర్ రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేయడం తదితర అంశాలపై చర్చించారు. నూతన ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన గంగాసాగర్ రెడ్డికి కాంగ్రెస్ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ ఆడె వసంత్ రావు, తోడసం శంకర్, రోల్‌మామడ సర్పంచ్ సీతారాం, దర్బతాండ సర్పంచ్, జిల్లా సెక్రెటరీ అగ్గు రమేష్, మైనారిటీ మండల ఇన్‌చార్జి కాజా బాయ్, అంజయ్య, బ్రహ్మయ్య, పర్ల సాయన్నతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# పెన్షనర్ల 11 డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలి

### పెన్షన్ సవరణతో పాటు వైద్య సౌకర్యాలు కల్పించాలి

### ఆల్ ఇండియా బీఎస్ఎన్ఎల్ డీఓటీ పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు



**మంచిర్యాల, 19, ఆగస్టు (ప్రజాజ్యోతి):** పెన్షనర్ల న్యాయమైన 11 డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఆల్ ఇండియా బీఎస్ఎన్ఎల్ డీఓటీ పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు డిమాండ్ చేశారు. ఎన్ఎసీసీపీఏ, ఎఫ్ఎసీపీఏ కేంద్ర కమిటీల పిలుపు మేరకు బుధవారం మంచిర్యాల బీఎస్ఎన్ఎల్ భవన్‌లో 'కాల్ అటెన్షన్ డే' నిర్వహించారు. ఈ సందర్భంగా 11 డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి పంపించేందుకు బీఎస్ఎన్ఎల్ ఏడీఈ ప్రకాష్‌కు సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 2025 పెన్షన్ నిబంధనల చట్టాన్ని అమలు చేయాలని, 2026కు ముందు పదవీ విరమణ చేసిన పెన్షనర్లకు 8వ వేతన సంఘం సిఫార్సుల మేరకు పెన్షన్ సవరణ జరిగేలా చూడాలని కోరారు. 8వ వేతన సవరణ అమలయ్యే వరకు మధ్యంతర ఉపశమనాన్ని ప్రకటించాలని, 50 శాతం కరువు భత్యాన్ని పెన్షన్‌లో కలపాలని డిమాండ్ చేశారు. బీఎస్ఎన్ఎల్, ఎంటీఎన్ఎల్‌లో విలీనం చేసిన పెన్షనర్లకు 2017 జనవరి 1 నుంచి పెన్షన్ సవరించాలని, 2017 జనవరి 1కు ముందు మూడు సంవత్సరాల లాభాల ఆధారంగా పెన్షన్ సవరణకు సంబంధించిన నిబంధనను రద్దు చేయాలని కోరారు. బ్యాంకు పెన్షన్‌ను అప్‌డేట్ చేయడంతో పాటు అదనపు బ్యాంకింగ్ ఉద్యోగులు, పెన్షనర్లకు 8వ వేతన సంఘం ప్రయోజనాలు, సీజీహెచ్ఎస్ సౌకర్యాలు కల్పించాలని అన్నారు. కమ్యూటేషన్ చేసిన పెన్షన్ భాగాన్ని 10 సంవత్సరాల 8 నెలల తర్వాత పునరుద్ధరించాలని, అదనపు పెన్షన్‌కు సంబంధించి పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సిఫార్సులను అమలు చేయాలని డిమాండ్ చేశారు. సీజీహెచ్ఎస్, ఆరోగ్య సంబంధిత అన్ని సమస్యలను పరిష్కరించడంతో పాటు పెన్షన్‌లో పూర్తి సమానత్వాన్ని నిర్ధారించాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎసీపీఏ, టీఎపీఆర్‌పీఏ, ఏఐబీడీపీఏ అసోసియేషన్ల పెన్షనర్లతో పాటు రైల్వే, ఆర్టీసీ, సింగరేణి విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు. ఆల్ ఇండియా బీఎస్ఎన్ఎల్ డీఓటీ పెన్షనర్స్ అసోసియేషన్ ఆదిలాబాద్ జిల్లా కార్యదర్శి కుమార్ బాబు, జిల్లా కోశాధికారి వెంకటేశ్వర్లు, మంచిర్యాల బ్రాంచి అధ్యక్షుడు సక్కు, బ్రాంచి కార్యదర్శి లింగయ్య, లింగమూర్తి, పైకాజి తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణులు, శిశువుల రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా




**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఆగష్టు 19 ,( ప్రజాజ్యోతి ).** జిల్లాలో గర్భిణులు, బాలింతలు, శిశువుల రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, బుధవారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో, వైద్యారోగ్య శాఖ 'అంకురం 'కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గర్భం దాల్చిన నుంచి ప్రసవం అయ్యే వరకు తప్పనిసరిగా పర్యవేక్షణ ఉంచాలన్నారు. గర్భిణుల్లో ఆరోగ్య సమస్యలు ఉంటే వారిపై ప్రత్యేక శ్రద్ధ ఉంచి, వారిని సంరక్షించాలన్నారు. ఎన్ఎంఆర్ సంఖ్యను సింగిల్ డిజిట్ కి పరిమితం చేయడమే అంకురం కార్యక్రమం లక్ష్యమని పేర్కొన్నారు. ప్రత్యేక ప్రణాళికల ద్వారా గర్భిణులు, బాలింతలు, శిశువుల రక్షణకు చర్యలు తీసుకోవాలన్నారు. ఎప్పటికప్పుడు గర్భిణులకు అవసరమైన అన్ని పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వారిగా వైద్యాధికారులు గర్భిణులు తప్పనిసరిగా సంబంధిత చికిత్సలు తీసుకునేలా పర్యవేక్షణ ఉంచాలని అన్నారు. సంకల్ప్ కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టి, నవజాత శిశువుల మరణాలు గత సంవత్సరంతో 50 శాతం తగ్గించాలన్నారు. అనంతరం కార్యక్రమానికి సంబంధించిన గోడ ప్రతులను కలెక్టర్, అధికారులు ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి రాజేందర్, ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి పర్యవేక్షకులు గోపాల్ సింగ్, వైద్యులు, వైద్యాధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ నిధులు సద్వినియోగపర్చుకోవాలి

-చౌహాన్ వినోద్ సింగ్ సర్పంచుల సంఘం అధ్యక్షులు




**సోనాల, ఆగష్టు 19 ( ప్రజాజ్యోతి ):** సోనాల మండలంలోని పార్డి( కే ) గ్రామపంచాయతీ పరిధిలో సర్పంచ్ చోహాన్ వినోద్ సింగ్ విబిజి రాం జీ జాతీయ ఉపాధి హామీ లో మంజూరైన ఫారం ఫండ్ కార్యక్రమంలో భాగంగా మాట్లాడుతూ.. వ్యవసాయ క్షేత్రాల్లో వ్యవ సాయ అభివృద్ధిలో భాగంగా నీటి ప్రవాహాన్ని నియంత్రించడానికి భూగర్భ జలాలు పెంచడానికి నీటి నిల్వ కోసం కుంటలు నిర్మించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్. ఏ సుధాల్ సింగ్, వార్డ్ సభ్యులు సారిక, సీనియర్ మెట్ ప్రతాప్ సింగ్ ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## దోమల నివారణకు చర్యలు



**మామడ ఆగస్టు 20 (ప్రజా జ్యోతి)** మామడ మండలంలోని పొన్కల్ గ్రామంలో బుధవారం గ్రామ సర్పంచ్ చిట్యాల లక్ష్మి రాజారెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలో దోమల నివారణకు చర్యలు చేపట్టారు. గ్రామ ప్రజలకు డెంగ్యూ, మలేరియా, ఫైలేరియా, మెదడు వాపు వ్యాధులు రాకుండా ముందస్తుగా దోమల మందు పిచికారి కార్యక్రమాన్ని ప్రారంభించారు

## 24 ఆటోల బంద్

**ఆటో డ్రైవర్ల న్యాయమైన సమస్యల పరిష్కారించాలి**

**ఆటో బందును జయప్రదం చేయండి**

**టియుసిఐ అదిలాబాద్ జి ల్లా ప్రధాన కార్యదర్శి జగన్ సింగ్**

**గోడ పత్రుల విడుదల**



**ఆదిలాబాద్ బ్యూరో,ఆగష్టు 19, (ప్రజా జ్యోతి )**ఆటో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 24న ఆటోల బంద్ నిర్వహించనున్నట్లు టియు సి ఐ జిల్లా కార్యదర్శి జగన్ సింగ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొ ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. జేఏసీ తలపెట్టిన ఆటో డ్రైవర్ల స మస్యల పరిష్కారానికి ఈ నెల 24న ఆటో బంద్ గోడ పత్రులను ఆదిలాబాద్ బస్టాండ్‌లోని ఆటో స్టాండ్, రైల్వే స్టేషన్ ఆటో స్టాండ్, తాంసి బస్టాండ్ ఆటో స్టాం డ్ లలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టి యు సి ఐ జిల్లా ప్రధా న కార్యదర్శి జగన్ సింగ్, ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు జే. దళిత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు రవాణా సౌక ర్యం కల్పిస్తున్న ఆర్టీసీ తరువాత ఆటో రంగ మే నని, లక్షలాది మందికి రవాణా సౌకర్యం కల్పిస్తుంది కానీ ఆ ఆటో రంగాన్ని ఏ ప్రభుత్వం వచ్చిన ఆటో డ్రై వర్ల సమస్యల పరిష్కారం లో చిత్త శు ద్ధి చూపడం లేదని, కనీసం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు కూడా అమలు చేయలేక పోతున్నారని, అందుకని ఈ నెల 24 న తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆటో బంద్‌ను జయ ప్రదం చేయాలని ఆటో డ్రై వర్ కార్మికులకు పిలుపు ని చ్చారు. ఈ పిలుపులో ఆటో వారు, బడి పిల్లలను, ఎవరు ఏ ప్యాసింజర్ ని తీసుకు వెళ్లకుండా సంపూర్ణంగా బంద్‌ను పాటించాలని పిలుపు నిచ్చారు. ఆర్టీసీ యా జమా న్యానికి ఈవి ఆటోలను ఇవ్వాలనే ప్రతిపాదనను వెంటనే విరమించుకోవాలని, ఆటో రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పా టు చేయాలని ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఆటోలపై ఆధారపడి జీవిస్తున్న డ్రైవర్లకు ఇళ్లస్థలాలు కేటాయించాలని, ఆటో డ్రైవర్లకు సంవ త్సరానికి 12,000 ఇస్తామన్న భృతి ప్రభుత్వం తక్షణ మే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఆటో డ్రైవర్ 50 సంవత్సరాలు పూర్తి అయిన వారికి పెన్షన్ ఇవ్వాలని, ఆత్మ హత్య చేసుకున్న వారిని వెంటనే ఆదుకోవాలని, రోజువారీగా ప్రజలకు సౌకర్యం కల్పించే ఆటో డ్రైవర్లకు ఈ చాలన్‌ల నుంచి మిన హాయించాలని,యాక్సిడెంట్ భీమాను కొనసాగించాలని, సాధారణ మరణంలకు వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో ఆటో యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎస్.కె షకీల్, ఆటో డ్రైవర్స్ సర్దాజ్ ఖాన్, శ్రీనివాస్, సాదిక్, మొయిన్ భాయ్, కలీం, ఆనందరావు,శ్రీధర్, వహీద్, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగం సాధించడమే యువత లక్ష్యం కావాలి

**-- మంత్రి వివేక్, ఎంపీ వంశీకృష్ణ.**



**మందమర్రి , ఆగష్టు 19(ప్రజాజ్యోతి ):** చదువుకునే ఆసక్తి ఉన్నా, ఆర్థిక పరిస్థితులు అనుకూలించక పోటీ పరీక్షలకు దూరమవుతున్న పేద, మధ్యతరగతి యువతకు ఉచిత శిక్షణ అందించాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన కాకా ఫ్రీ కోచింగ్ సెంటర్ కొత్త ఆశలు రేకెత్తిస్తోంది.ప్రభుత్వ ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలని రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పిలుపునిచ్చారు.మందమర్రిలో కాకా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కోచింగ్ సెంటర్‌ను మంత్రి, ఎంపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ మాట్లాడుతూ పోటీ పరీక్షలకు శిక్షణ పొందేందుకు ఆర్థిక స్తోమత లేక ప్రతిభ ఉన్న విద్యార్థులు వెనుకబడకూడదనే ఉద్దేశంతో ఈ కేంద్రాన్ని అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు. ముఖ్యంగా ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న అభ్యర్థులు శిక్షణను సద్వినియోగం చేసుకుని కష్టపడి చదవాలని సూచించారు. అవకాశం కల్పించడం తమ బాధ్యత అయితే. దానిని విజయంగా మలచుకోవడం యువత చేతుల్లోనే ఉందని మంత్రి పేర్కొన్నారు. మందమర్రి నుంచి పెద్ద సంఖ్యలో యువత ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి తమ కుటుంబాలకు అండగా నిలవడంతో పాటు పట్టణా నికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఎంపీ వంశీకృష్ణ మాట్లాడుతూ ఉద్యోగం కోసం ఎదురుచూసే స్థాయి నుంచి ఉద్యోగం సాధించే స్థాయికి యువత ఎదగాలని అన్నారు.తెలంగాణ సాధనలో కీలకంగా వినిపించిన 'నీళ్లు, నిధులు, నియామకాలు'లో యువతకు ఉద్యోగ అవకాశాల కల్పనకు ప్రాధాన్యత ఉందన్నారు.యువత తమ శక్తిని రాజకీయ వివాదాలు, కేసుల వైపు కాకుండా చదువు, నైపుణ్యాలు, ఉపాధి సాధన వైపు మళ్లించాలని సూచించారు.ప్రస్తుత పరిస్థితుల్లో విదేశాల్లోనూ మంచి ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని, అందుకు అవసరమైన విదేశీ భాషలు, నైపుణ్యాలను యువత అలవర్చుకోవాలని ఎంపీ సూచించారు. టామ్ కామ్ ద్వారా విదేశీ ఉపాధి అవకాశాలకు యువతను అనుసంధానం చేసే దిశగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు.ఒక కుటుంబంలో ఒక్కరికి ప్రభుత్వ ఉద్యోగం వచ్చినా ఆ కుటుంబ ఆర్థిక పరిస్థితి మారుతుంది అలాంటి మార్పుకు ఈ ఉచిత కోచింగ్ సెంటర్ వేదిక కావాలన్నదే తమ ఉద్దేశమని నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు, కాకా ఫౌండేషన్ ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, యువత, పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్మికుల సమస్యలపై సిఐటియు ఆందోళన



**నేరడిగొండ ఆగస్ట్ 19 ( ప్రజాజ్యోతి )** :మండల కేంద్రంలో పంచాయతీ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం, అధికారులు వెంటనే పరిష్కరించాలని కోరుతూ రెండవ రోజు కూడా సమ్మె చేపట్టారు ఈ సమ్మెకు మద్దతుగా అదిలాబాద్ జిల్లా సిఐటియు జిల్లా అధ్యక్షులు బొజ్జ ఆశన్న మద్దతు తెలిపి మాట్లాడుతూ గ్రామపంచాయతీల్లో పనిచేస్తున్న తమ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు తమను రెగ్యులరైజ్ చేయాలని,ఉద్యోగ భద్రత కల్పించాలనీ అలాగే ఎలాంటి కారణం లేకుండా కార్మికులను తొలగించకుండా, కొనసాగించాలని లేనిపక్షంలో ప్రభుత్వాన్ని గద్దె దించే విధంగా సమ్మెలు చేపడతామని వెంటనే పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను తీర్చాలని మాట్లాడారు,

**మండల అధ్యక్షుడు గజ్జెల అశోక్ మాట్లాడుతూ**

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని అలాగే పంచాయతీ సిబ్బందిని రెండవ పిఆర్సి లో గుర్తించి కనీస వేతనం 26,000 ఇచ్చి జీవో నెంబర్ 51 సవరణ చేసి మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దుచేసి కారోబార్ బిల్ కలెక్టర్ లకు స్పెషల్ స్టేటల్ కల్పించి వయసు పైబడిన అనారోగ్యం పాలైన మరణించిన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు పని కల్పించలని అలాగే మరణించిన కార్మికుని దహన సంస్కారాలకు కనీసం 30000 వేల ఆర్థిక సాయం అందించి ప్రతి పంచాయతీ కార్మికునికి ఇందిరమ్మ ఇల్లు స్థలాలు కేటాయించాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉప అధ్యక్షులు చిలుకూరి కమలాకర్, జాదవ్ మధుకర్, రాచకొండ పోశెట్టి, ప్రధాన కార్యదర్శి రాజు, సభ్యులు హరిప్రసాద్, జవహర్ లాల్ వంశీ ,సోలంకి విజయ్, మోతిలాల్ ,సచిన్ రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన బాబాపూర్ సర్పంచ్ మెస్రం గంగాదేవి ప్రభాకర్



**అదిలాబాద్ టౌన్, ఆగస్టు 19 ( ప్రజా జ్యోతి )** ఉట్నూర్ మండ లం బాబాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని తాండ్ర గ్రామం చౌక దుకాణం లో తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన స్మార్ట్ రేషన్ కార్డులను బుధవారం గ్రామ సర్పంచ్ గంగాదేవి -ప్రభాకర్ లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడు తు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. గత పది సంవత్సరాలుగా బిఆర్ఎస్ పాలన లో రాని రేషన్ కార్డులు, రెండున్నర సంవత్సరాల కాంగ్రెస్ ప్రభుత్వం హయంలోనే పేదలకు రావడం సంతోషకరమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి స్మార్ట్ రేషన్ కార్డు వస్తుందన్నా రు. ఏదైనా అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమ వుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డీలర్ కేంద్రే ప్రహ్లాద్, తాండ్ర సర్పంచ్ చిత్రం కొత్మ బాయి-విశ్వనాథ్, సాలెవాడ సర్పంచ్ మెస్రం రాధాబాయి-నాగోరావ్, ఉపసర్పంచ్ సుదర్శన్ పటేల్, దుర్వ దేవురావు, చిత్రం శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యపై పెట్టే ఖర్చు విద్యార్థుల భవిష్యత్తుకు పెట్టుబడి

ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి

విద్యకు తొలి ప్రాధాన్యత.. యువతే రాష్ట్ర భవిష్యత్తు

పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ

విద్య, వైద్య రంగాలపై ప్రత్యేక దృష్టి

మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**మంచిర్యాల, 19, ఆగస్టు (ప్రజాజ్యోతి):** విద్యారంగంపై ప్రభుత్వం చేస్తున్న ఖర్చు విద్యార్థుల భవిష్యత్తుకు పెట్టుబడి లాంటిదని, ప్రభుత్వం కల్పిస్తున్న విద్యా, ఉపాధి అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగారాలు, గనులు--భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. బుధవారం చెన్నూర్ నియోజకవర్గంలో మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కోటపల్లి మండల కేంద్రంలోని బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో రూ.50 లక్షల సి.ఎస్.ఆర్. నిధులతో మరుగుదొడ్లు, స్నానపు గదులు, మరమ్మతు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పాఠశాల అభివృద్ధికి రూ.50 లక్షల సి.ఎస్.ఆర్., రూ.30 లక్షల డి.ఎం.ఎఫ్.టి. నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో నాణ్యమైన విద్య అందించడంతో పాటు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. పదో తరగతి అనంతరం విద్యార్థుల కోసం రూ.200 కోట్ల అంచనా వ్యయంతో 2,500 మంది విద్యార్థులు చదువుకునేలా వసతి గృహ సదుపాయంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను నిర్మించనున్నట్లు తెలిపారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సన్నబియ్యంతో పోషక విలువలున్న ఆహారం అందిస్తున్నామని, విద్యార్థుల సంక్షేమంలో భాగంగా డైట్ చార్జీలను 40 శాతం, కాస్మోటిక్ చార్జీలను 200 శాతం పెంచినట్లు తెలిపారు. విద్యారంగ అభివృద్ధిలో భాగంగా నిష్ణాతులైన ఉపాధ్యాయులను నియమించామని, భవిష్యత్తులో మరిన్ని నియామకాలు చేపట్టి విద్యారంగాన్ని మరింత బలోపేతం చేస్తామని తెలిపారు . చెన్నూర్ మండల కేంద్రంలో పూర్తి సౌకర్యాలతో నిర్మించిన 100 పడకల ఆసుపత్రిని త్వరలో ప్రారంభించనున్నట్లు మంత్రి తెలిపారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు 23 మంది వైద్యులను నియమించినట్లు వివరించారు.పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ రాజ్యాంగంలో పొందుపరిచిన విద్యా హక్కును రాష్ట్రంలో సమర్థవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు విద్యార్థులకు మెరుగైన విద్యా విధానం అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. విద్యాసంస్థల్లో మధ్యాహ్న భోజనం, విద్యాబోధన, ఇతర సదుపాయాలకు సంబంధించి సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. డా. బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా విద్యకు తొలి ప్రాధాన్యత ఇస్తున్నామని, సమాజంలో కళాశాల విద్యార్థుల పాత్ర కీలకమని, రాష్ట్ర భవిష్యత్తు యువతపై ఆధారపడి ఉందన్నారు. విద్యార్థులు చక్కగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని, వచ్చిన ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని సూచించారు. ప్రయత్నించడమే మొదటి విజయమని, విద్యార్థులు తమ ఆలోచనలను సమాజానికి ఉపయోగపడే ఆవిష్కరణలుగా మార్చాలని కోరారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, చెన్నూర్ నియోజకవర్గంలో మూడు ఆశ్రమ ఉన్నత పాఠశాలలు ఉన్నాయని తెలిపారు. విద్యార్థినులకు ప్రత్యేకంగా మూత్రశాలలు, మరుగుదొడ్లు ఏర్పాటు చేయడంతో పాటు తరగతి గదులు, వసతి గదులు, తాగునీరు, భోజనశాల తదితర సౌకర్యాలను మెరుగుపరుస్తున్నామని చెప్పారు. భీమారంలో భోజనశాల, అదనపు గదుల నిర్మాణం చేపడుతున్నామని, జైపూర్ మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు మెరుగుపడటంతో ప్రైవేట్ పాఠశాలల నుంచి అధిక సంఖ్యలో విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరుతున్నారని, జిల్లాలో 6.14 శాతం అదనంగా విద్యార్థుల నమోదు జరిగిందని తెలిపారు. విద్య, వైద్య రంగాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామన్నారు . చెన్నూర్ పట్టణంలోని మహిళా శక్తి భవన్‌లో కాకా వెంకటస్వామి ఉచిత శిక్షణ కేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఉపాధి అవకాశాల కల్పనలో భాగంగా ఉచిత కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేసి అభ్యర్థులకు శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా వృత్తి విద్యా కోర్సుల్లో శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని చెప్పారు. టామ్‌కామ్ సమన్వయంతో విదేశాల్లోని ఉపాధి అవకాశాలను రాష్ట్ర నిరుద్యోగ యువతకు అందుబాటులోకి తీసుకురావడానికి జర్మన్, జపనీస్ భాషల్లో శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. ఇందుకోసం మందమర్రిలో శిక్షణ కేంద్రం ఏర్పాటు చేసి సుమారు 100 మందికి శిక్షణ ఇస్తున్నామని, అభ్యర్థులు ఏకాగ్రతతో శిక్షణ పొంది విదేశీ ఉపాధి అవకాశాలను పొందాలని సూచించారు. నియోజకవర్గ ప్రజల సమస్యలు, సూచనలు, ఫిర్యాదుల కోసం ఓపెన్ బాక్స్ ఏర్పాటు చేసినట్లు మంత్రి తెలిపారు. శాసనసభ్యుల క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఓపెన్ బాక్స్‌లో ప్రజలు తమ సమస్యలను తెలియజేస్తే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ మాట్లాడుతూ, పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులు అందుబాటులో ఉన్న ఉచిత శిక్షణను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని తెలిపారు. భవిష్యత్తును దెబ్బతీసే అంశాలకు దూరంగా ఉండి కెరీర్‌పై దృష్టి సారించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో భాగంగా ప్రభుత్వం ఎస్ఐ, కానిస్టేబుల్ నియామకాలు చేపడుతోందని తెలిపారు. ఉచిత శిక్షణ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకుని పోటీ పరీక్షల్లో రాణించి ఉద్యోగం సాధించాలని సూచించారు. చెన్నూర్ మండలం కిష్టంపేటలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రెనోవేషన్ పనులు పూర్తికావడంతో నూతనంగా నిర్మించిన మొదటి అంతస్తును మంత్రి, ఎంపీ, కలెక్టర్ లు ప్రారంభించారు. కళాశాల విస్తరణ పనులకు రూ.1.25 కోట్ల సి.ఎస్.ఆర్., రూ.20 లక్షల సి.బి.ఎఫ్. నిధులు కేటాయించినట్లు మంత్రి తెలిపారు. విద్యపై ప్రభుత్వం పెట్టే ఖర్చు విద్యార్థుల భవిష్యత్తుకు పెట్టుబడి లాంటిదని, విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని వాటిని సాధించే దిశగా పట్టుదలతో కృషి చేయాలని సూచించారు. చెన్నూర్ నియోజకవర్గంలో సీసీ రోడ్లు, మురుగునీటి వ్యవస్థ, హైమాస్ట్ లైట్లు, తాగునీరు తదితర మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ఎంపీ గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన విద్యా వసతులు కల్పించి విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది ఏర్పాటు చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. విద్యార్థులు తమ ఆలోచనలను సమాజానికి ఉపయోగపడే ఆవిష్కరణలుగా మార్చాలని సూచించారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ కళాశాలలో అవసరమైన అధ్యాపకుల నియామకం, తరగతి గదులు, ల్యాబ్‌లు, సిబ్బంది నియామకం చేపట్టి విద్యార్థులకు సమగ్ర విద్య అందిస్తామని తెలిపారు. విద్యార్థులు ప్రతి సబ్జెక్టులో నైపుణ్యం పెంపొందించుకోవాలని, 100 శాతం తరగతులకు హాజరు కావాలని సూచించారు. భవిష్యత్తులో ఉన్నత స్థానాల్లో నిలిచి సమాజానికి సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో డి.సి.పి. ఎ. భాస్కర్, గిరిజన సంక్షేమ అధికారి సురేష్, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శివాజినగర్ గణపతి దుర్గామాత ఉత్సవాల కమిటీ ఎన్నిక



**ఖానాపూర్ ఆగస్టు 19( ప్రజా జ్యోతి)** ఖానాపూర్ పట్టణంలో గణేష్ చవితి నిమజ్జనంతో పాటు దుర్గామాత ఉత్సాహలను నిర్వహించేందుకు నూతన కమిటీని మహాలక్ష్మి ఆలయంలో బుధవారం ఎన్నుకున్నారు గౌరవ అధ్యక్షులు : గుగ్గిళ్ల రాజేందర్ గౌడ్ అధ్యక్షులు :బుర్ర రమేష్ గౌడ్ (బిలుక) ఉపాధ్యక్షులు : సింగు ప్రవీణ్.పచ్చిమట్ల సాగర్.సిర్ర సతీష్ ప్రధాన కార్యదర్శి : దుర్కి అజయ్ కోశాధికారి : పూసల మనోజ్ (చింటూ )సల్ల జలంధర్ వర్కింగ్ ప్రెసిడెంట్ : ఆకుల మనోజ్ ఆర్గనైజీంగ్ సెక్రటరీ : వేల్పుల నరేష్ కార్యదర్శి: పచ్చిమట్ల శివ. కంకటి నిఖిల్, ఎరుకొండ శివ. షేక్ అల్తాఫ్ సంయుక్త కార్యదర్శి :అమంద కిషోర్, రంజిత్ సంస్కృతికఅధ్యక్షులు :పిసుపాటి వెంకటప్పయ్య, దుర్కి నారాయణ, అమంద రాజు. అమర వేణి రాము, దత్తుర్కా రాము.ముఖ్య సలహా దారులుగా శివాజినగర్ పెద్దమనుషులు అందరూ సహకరించవలసిందిగా కమిటీ సభ్యులు కోరారు ఈ కార్యక్రమంలో శివాజీ నగర్ అధ్యక్షులు ముత్యం సూర్య ప్రకాష్ రెడ్డి కారంగుల రాములు అమరగోని శంకర్ గౌడ్ ఆలయ అర్చకులు పిస్వాటి రేవంత్ శర్మ తదితరులు పాల్గొన్నారు

# అభివృద్ధి కావాలా.. రాజకీయ రాద్ధాంతమా?

**ఆసిఫాబాద్‌కు రూ.10 కోట్ల పర్యాటక నిధులు తెచ్చాం**

**కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు కొనసాగుతాయి బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం మానుకోవాలి: సుగుణక్క**

**ప్రజా కార్యక్రమాలకు అడ్డంకులు సరికాదు.. మంత్రి పర్యటనలో గొడవ సృష్టించే ప్రయత్నం ఎందుకు?**



**ఆసిఫాబాద్ ఆగస్టు 19 ప్రజా జ్యోతి** నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తూ, ప్రజలకు సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందిస్తుంటే రాజకీయ రాద్ధాంతం చేయడం ఎందుకని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క ప్రశ్నించారు. అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుకోవడం మానుకుని ఎమ్మెల్యే కోవ లక్ష్మి నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని సూచించారు. రాజకీయంగా కాంగ్రెస్ పార్టీని, ప్రభుత్వాన్ని విమర్శించడంలో తమకు ఎలాంటి అభ్యంతరం లేదని, అయితే ప్రజలకు నేరుగా ఉపయోగపడే కార్యక్రమాలను అడ్డుకుంటే మాత్రం ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. ఆసిఫాబాద్‌లోని డీసీసీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అనిల్‌కుమార్, మాజీ డీసీసీ అధ్యక్షుడు కొక్కిరాల విశ్వప్రసాద్‌రావుతో కలిసి సుగుణక్క మాట్లాడారు. మంత్రి జూపల్లి కృష్ణారావు జిల్లా పర్యటనలో వాస్తవాలను ప్రజలకు వివరించారని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిందని, ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తోందని తెలిపారు.

### అభివృద్ధికి సహకరించాలి

ఆసిఫాబాద్ నియోజకవర్గంలో రోడ్లు, ఇళ్లు, మహిళలకు ఉపాధి, పర్యాటక రంగం, మౌలిక వసతుల అభివృద్ధికి నిధులు తీసుకురావడానికి కాంగ్రెస్ నాయకులు కృషి చేస్తున్నారని సుగుణక్క తెలిపారు. మంత్రులను కలిసి నియోజకవర్గ సమస్యలను వివరించి నిధులు మంజూరు చేయాలని కోరుతున్నామని చెప్పారు. అందులో భాగంగానే పర్యాటక శాఖ నుంచి ఆసిఫాబాద్ నియోజకవర్గానికి రూ.10 కోట్లు కేటాయిస్తామని మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రకటించారని పేర్కొన్నారు. నియోజకవర్గానికి రూ.10 కోట్ల నిధులు తీసుకొచ్చిన మంత్రిని అభినందించాల్సింది పోయి వ్యక్తిగత విమర్శలు చేయడం సరికాదన్నారు. "అభివృద్ధి కావాలా.. రాజకీయ రాద్ధాంతం కావాలా అనేది ఎమ్మెల్యే కోవ లక్ష్మి తేల్చుకోవాలి" అని సుగుణక్క అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ముందుకు వస్తున్న సమయంలో రాజకీయాలకు అతీతంగా సహకరించాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందన్నారు.

### మంత్రి పర్యటనలో గొడవ ఎందుకు?

మహిళలకు కుట్టు మిషన్లు అందించడం, పేదలకు ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్స్ పంపిణీ చేయడం వంటి ప్రజా ప్రయోజన కార్యక్రమాల కోసం మంత్రి జూపల్లి కృష్ణారావు వస్తే కార్యక్రమంలో గొడవ సృష్టించే ప్రయత్నం ఎందుకని సుగుణక్క ప్రశ్నించారు. ఇలాంటి కార్యక్రమాలను అడ్డుకోవడం వల్ల మంత్రి జూపల్లికి ఎలాంటి నష్టం ఉండదని, నష్టం జరిగేది ఆసిఫాబాద్ ప్రజలకేనని అన్నారు. ప్రజలకు ఇళ్లు, మహిళలకు ఉపాధి అవకాశాలు, రోడ్లు, పర్యాటక అభివృద్ధి, మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని తెలిపారు. ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలకు రాజకీయ రంగు పులమడం సరికాదన్నారు. అభివృద్ధి కార్యక్రమాలకు అందరూ సహకరించాలని కోరారు.

### డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లపై సమాధానం చెప్పాలి

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణంపై మంత్రి ప్రశ్నించినప్పుడు ఎమ్మెల్యే సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందని సుగుణక్క అన్నారు. ప్రశ్నకు సమాధానం ఇవ్వకుండా అసెంబ్లీ, సచివాలయం నిర్మాణాలపై వ్యక్తిగత వ్యాఖ్యలు చేయడం ఆమె స్థాయికి తగదని విమర్శించారు. అసెంబ్లీ, సచివాలయం వంటి ప్రభుత్వ భవనాలు ఎవరి వ్యక్తిగత ఆస్తులు కావని, ప్రజల సొమ్ముతో, ప్రభుత్వ నిధులతో నిర్మించినవేనని పేర్కొన్నారు. ప్రజల డబ్బుతో నిర్మించిన భవనాలను తమ పార్టీ నాయకుల ఘనతగా చెప్పుకోవడం సరికాదన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పుల భారాన్ని ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం మోస్తూనే ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తోందని తెలిపారు.

### ప్రజలే సమాధానం చెబుతారు

వ్యక్తిగత విమర్శలు, రాజకీయ కక్షలను పక్కనపెట్టి నియోజకవర్గ అభివృద్ధిపై ఎమ్మెల్యే దృష్టి పెట్టాలని సుగుణక్క సూచించారు. కాంగ్రెస్ నాయకులుగా తాము మంత్రులను కలిసి నియోజకవర్గానికి నిధులు తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. మరిన్ని నిధులు సాధించి ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడమే తమ లక్ష్యమన్నారు."అభివృద్ధికి అడ్డుపడితే మీకు సమాధానం చెప్పేది కాంగ్రెస్ నాయకులు కాదు.. ఆసిఫాబాద్ ప్రజలే" అని ఆమె హెచ్చరించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో రాజకీయాలకు అతీతంగా కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.

### కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్‌పై తప్పుడు ప్రచారం

కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం నిలిపివేస్తుందంటూ బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న ప్రచారాన్ని సుగుణక్క ఖండించారు. ఆ పథకాలను నిలిపివేసే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. అర్హులైన లబ్ధిదారులకు పథకాల ప్రయోజనాలు అందుతున్నాయని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో పెండింగ్‌లో ఉన్న బిల్లులను సైతం కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లిస్తూ అర్హులకు పథకాల ప్రయోజనాలు అందిస్తోందన్నారు. పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో సంక్షేమ పథకాలను సమర్థంగా అమలు చేస్తున్నామని తెలిపారు. బీఆర్ఎస్ నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టించే రాజకీయ దురుద్దేశపూరిత ప్రచారాన్ని మానుకోవాలని డిమాండ్ చేశారు. గతంలో పెండింగ్‌లో పెట్టిన బిల్లులను కూడా తమ ప్రభుత్వమే చెల్లిస్తోందని, ప్రజలకు చేసిన పనులను చెప్పుకోలేకే బీఆర్ఎస్ నాయకులు తప్పుడు ప్రచారానికి దిగుతున్నారని సుగుణక్క విమర్శించారు.

### నిధులు తీసుకురావడమే లక్ష్యం

ఆసిఫాబాద్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు మరిన్ని నిధులు తీసుకురావడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని సుగుణక్క తెలిపారు. రోడ్లు, ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు ఉపాధి, పర్యాటక ప్రాంతాల అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వ దృష్టికి సమస్యలను తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో డీసీసీ ఉపాధ్యక్షులు తరిఖ్, భీమ్‌రావు, ఆర్‌జీఎస్ జిల్లా కోఆర్డినేటర్ కోవా ఇందిరా, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మారుతి పటేల్, కౌన్సిలర్ జాడి వినోద్, డీసీసీ కార్యవర్గ సభ్యులు శంకర్‌సార్, పార్టీ మండల అధ్యక్షులు కిషన్‌గోడ్, సుజాయిత్‌ఖాన్, మెంగజీ, ఉపసర్పంచుల సంఘం అధ్యక్షుడు చిట్ల నారాయణ, మాజీ ఎంపీటీసీ సిడాం తిరుపతి, మహిళా నాయకురాళ్లు విజయ, విమల, యూత్ కాంగ్రెస్ నాయకులు ఎలగల సాయికుమార్, కమలనాథ్‌రెడ్డి, ఇల్లూరి రాము, కృష్ణ, భానుచందర్, హరికృష్ణతో పాటు వివిధ మండలాల కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గోవుల అక్రమ రవాణాపై పోలీసుల ఉక్కుపాదం!

**--టోల్‌ప్లాజా వద్ద వాహనాల ఆకస్మిక తనిఖీ:**

**--పత్రాలు సరిగ్గా లేకుంటే కఠిన చర్యలు**




**నేరడిగొండ, ఆగస్టు 19 (ప్రజా జ్యోతి):** పశువుల అక్రమ రవాణాను అడ్డుకునేందుకు పోలీసులు నిఘాను తీవ్రతరం చేశారు. మండలంలోని టోల్‌ప్లాజా సమీపంలో బుధవారం పోలీసులు ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. బేల నుంచి భైంసా వైపు ఎడ్లను తరలిస్తున్న పలు వాహనాలను ఆపి, తీవ్రస్థాయిలో సోదాలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా వాహనాల్లో ఉన్న ఎడ్ల కొనుగోలుకు సంబంధించిన రసీదులు, వాహన పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్) తదితర వివరాలను పోలీసులు క్షుణ్ణంగా పరిశీలించారు. ఎడ్లను ఎక్కడి నుంచి కొనుగోలు చేశారు, ఎక్కడికి తరలిస్తున్నారు మరియు వాటికి సంబంధించిన అనుమతి పత్రాలు నిబంధనల ప్రకారం ఉన్నాయా లేదా అనే అంశాలపై క్షేత్రస్థాయిలో ఆరా తీశారు. అనుమానాస్పదంగా కనిపించిన వాహనాల వివరాలను ప్రత్యేక రిజిస్టర్‌లో నమోదు చేసుకుని, సంబంధిత వ్యక్తులను తీవ్రంగా విచారించారు. నిబంధనలకు విరుద్ధంగా, అక్రమంగా పశువులను తరలిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, ఈ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని పోలీసులు హెచ్చరించారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలి






జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఆగష్టు 19 ,( ప్రజాజ్యోతి ).** జిల్లాలో ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను ప్రణాళికాబద్ధంగా, పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా చేపడుతున్న ఓటర్ల మ్యాపింగ్, మ్యాపింగ్ కాని ఓటర్ల గుర్తింపు, ఓటర్ల వివరాల్లోని వ్యత్యాసాలు, అనామలీస్ పరిశీలనను నిర్దేశిత నిబంధనల మేరకు పూర్తి చేయాలని సూచించారు. బుధవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో ఎస్ఐఆర్ ప్రక్రియపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి జిల్లాల వారీగా ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతిని సమీక్షించి, అధికారులకు పలు సూచనలు చేశారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్షిస్తూ, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సూచనల మేరకు జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియను నిర్ణీత కార్యాచరణ ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలని ఆదేశించారు. ఓటర్ల వివరాల పరిశీలనలో ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తూ, ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. ఎస్ఐఆర్‌లో భాగంగా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు మ్యాపింగ్ కాని ఓటర్ల వివరాలను సమగ్రంగా పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు. ఓటర్ల వివరాల్లో ఏవైనా వ్యత్యాసాలు, అనామలీస్ గుర్తించినట్లయితే వాటిని నిబంధనల ప్రకారం పరిశీలించి తదుపరి చర్యలు చేపట్టాలన్నారు. ఫారాల పంపిణీ, సేకరణ ప్రక్రియ పూర్తయిన అనంతరం మ్యాపింగ్ కాని ఓటర్లు, అనామలీస్ జాబితాలో ఉన్న ఓటర్లకు నోటీసులు జారీ చేయాలని సూచించారు. నోటీసులు అందుకున్న ఓటర్లు నిర్ణీత తేదీ, సమయంలో హాజరై తమ పౌరసత్వాన్ని నిర్ధారించే సంబంధిత ధ్రువపత్రాలను సమర్పించేలా వారికి అవసరమైన సమాచారం అందించాలని తెలిపారు. ఫారం-6, ఫారం-7, ఫారం-8 ద్వారా అందే దరఖాస్తులను నిబంధనల మేరకు క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అర్హులైన ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడడంతో పాటు, అనర్హులైన పేర్లు ఓటర్ల జాబితాలో కొనసాగకుండా నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న సిబ్బందికి అవసరమైన మార్గదర్శకాలు, శిక్షణ అందించాలని కలెక్టర్ పేర్కొన్నారు. సిబ్బందికి ఎదురయ్యే సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేస్తూ, ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఆదేశించారు. అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ ఎస్ఐఆర్ ప్రక్రియను సమర్థవంతంగా పూర్తి చేయాలని సూచించారు. జిల్లాలో ఎస్ఐఆర్ కింద చేపట్టాల్సిన కార్యక్రమాలకు స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి దశకు సంబంధించిన లక్ష్యాలను నిర్దేశించుకుని, వాటి పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. రాష్ట్ర స్థాయి అధికారులకు అవసరమైన వివరాలను ఎప్పటికప్పుడు అందజేయాలని సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియ ఓటర్ల జాబితాల ఖచ్చితత్వం, పారదర్శకతకు అత్యంత కీలకమైనందున అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, డీఆర్వో రాథోడ్ రమేష్, ఆర్డీఓ దేవీదాస్, సంబంధిత అధికారులు, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎఆర్ఎస్ రైస్ మిల్లులో ధాన్యం గోల్మాల్ పై విస్తృత తనిఖీ

ఖానాపూర్ మాజీ ఎమ్మెల్యే రేఖానాయక్ పై కేసు నమోదు

**ఖానాపూర్ ఆగస్టు 19( ప్రజా జ్యోతి)** నిర్మల్ జిల్లా ఖానాపూర్ మాజీ ఎమ్మెల్యే రేఖా నాయక్ పై కేసు నమోదు వార్త ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో సంచలనం రేపింది ఎ ఆర్ఎస్ రైస్ మిల్కు చెందిన 40.96 కోట్ల రూపాయల విలువైన సీ.ఎమ్.ఆర్ బియ్యం మాయం అయినట్టు మంగళవారం రాత్రి వరకు తనిఖీ చేసిన అధికారులు ఖానాపూర్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయగ కేసు నమోదు అయింది నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలం సత్తెనపల్లిలోని ఏ ఆర్ ఎస్ రైస్ మిల్లులో భారీగా ప్రభుత్వ ధాన్యం మాయమైన ఘటన బయటపడిందని మూడు రబీ సీజన్లకు సంబంధించి దాదాపు 41 కోట్ల రూపాయల విలువ చేసే తొమ్మిది వేల ఆరు వందల ముఫై తొమ్మిది (9,639.962) మెట్రిక్ టన్నుల ప్రభుత్వ ధాన్యం అధికారులు తనిఖీ చేసినప్పుడు మిల్లులో కనిపించలేదని ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిసింది తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ ఆధ్వర్యంలో సత్తెనపల్లి లోని ఏ అర్ ఎస్ ఇండస్ట్రీస్ (మిల్ కోడ్ 175825)కు రబీ 2022-23, 2023-24, 2024-25 సీజన్లలో కస్టమ్ మిల్లింగ్ కోసం ప్రభుత్వ ధాన్యం కేటాయించారు. ఒప్పందం ప్రకారం మిల్లింగ్ చేసిన బియ్యాన్ని (సీఎంఅర్ ) ప్రభుత్వానికి అందజేయాల్సి ఉంది. ఈ క్రమంలో ఆగస్టు 18న ఖానాపూర్ డీటీ




(ఎన్ఫోర్స్మెంట్) ఆధ్వర్యంలో మిల్లులోని రికార్డులు, స్టాక్, గోదాములను సమక్షంలో తనిఖీ చేశారు. తనిఖీల్లో రికార్డుల ప్రకారం ఉ తనిఖీల్లో అవకతవకలు జరిగాయని తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ ఫిర్యాదు మేరకు ఖానాపూర్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ ఫిర్యాదు ఆధారంగా క్రైమ్ నంబర్ 165/2026 కింద ఎఫ్ఐఆర్ చేశామని పూర్తి వివరాలు సంబంధిత అధికారుల ఆధీనంలో ఉన్నట్లు సీఐ కటకం సత్యనారాయణ తెలిపారు

## సాకేరాలో ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన ఎంపీడీవో



**సోనాల ఆగస్టు 19 ( ప్రజాజ్యోతి ):** సోనాల మండల పరిధిలోని సాకేరా గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను ఎంపీడీవో రత్నాకర్ రావు బుధవారం నాడు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. లబ్ధిదారులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం వేగంగా ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని ఈ సందర్భంగా ఎంపీడీవో సూచించారు. ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసు కుని పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వం నుండి లబ్ధిదారులకు అందాల్సిన బిల్లులు కూడా త్వరలోనే జమఅవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మోతి సింగ్, మరియు గ్రామానికి చెందిన నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఖానాపూర్ లో ఘనంగా ఫోటో గ్రఫీ దినోత్సవం జెండా ఆవిష్కరణ చేసిన రాష్ట్ర నాయకులు చింతామణి శ్రీనివాస కృష్ణ

గోషాలలో ఆవులకు దాన

ఫోటోగ్రాఫర్ కూతురు పెళ్లికి ఆర్థిక సహాయం చేసిన సంఘం



**ఖానాపూర్ ఆగస్టు 19 (ప్రజాజ్యోతి)** నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండల ఫోటో, వీడియోగ్రాఫర్స్ సంక్షేమ సంఘం ఆద్వర్యములో 19 ఆగష్టు బుధవారం ప్రపంచ ఫోటోగ్రఫి దినోత్సవము వేడుకలల్లో భాగంగా ఖానాపూర్‌లోని తెలంగాణా చౌక్ వద్ద జెండా పండుగను మండల సంఘము పి ఎస్ టి లు అధ్యక్షులు గోపిరాజశేఖర్,ప్రధానకార్యదర్శి దోనకంటి శ్రీనివాస్ ,కోశాధికారి జంజిరాల రాజేష్ వర్కింగ్ ప్రెసిడెంట్ సొల్లు నవీన్,లు తెలంగాణా తల్లి విగ్రహానికి పూల మాల సమర్పించి నిర్మల్ జిల్లా ఉపాధ్యక్షులు పెద్ది నర్సయ్యల సమక్షంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి చింతామణి శ్రీనివాస కృష్ణ స్వామి చేతుల మీదుగా రాష్ట్ర ఫోటోగ్రఫీ జెండాని ఆవిష్కరణ చేశారు అనంతరం సామూహికంగా రాష్ట్ర గీతమైన జయ జయహే తెలంగాణా గీతాన్ని ఆలపించారు అనంతరం ఫోటోగ్రాఫర్స్ యూనియన్ జై ఫోటోగ్రఫీ అంటూ నినదిస్తూ ర్యాలీగా ఖానాపూర్ పుర విధులగుండా శోభాయాత్ర నిర్వహించారు రాష్ట్ర శాఖ పోస్ట్ అబ్యర్ధనమేరకు (ఆడబిడ్డ పెళ్ళికి సహాయం చేయండి ) కు స్పందించి ఖానాపూర్ మండల సంఘ నిధి నుండి పెళ్లి కానుకగా జగిత్యాల జిల్లా ఎండపేల్లి మండలానికి చెందిన మహిళా ఫోటోగ్రాఫర్ కళ్యాణం లక్ష్మి కూతురైన కళ్యాణం సౌందర్య వివాహానికి సహాయంగా 5వెల 116 ఫోన్ పే ద్వారా పంపించారు స్తానికంగా వున్న ఓంశ్రీ ఖాలీ మాత గోశాలలోగల అవులకు 1వెయ్యి 650 రుపాయల విలువగల దనాను (ఆహారాన్ని) బహుకరించారు ఈ కార్యక్రములో జిల్లా ప్రధానకార్యదర్శి ఇసారపు నవీన్ ,జిల్లా కార్యవర్గ సభ్యులు బొంగోని సురేష్ ,మండల సంఘ గౌరవాధ్యక్షులు గుగ్గిళ్ళ ఎల్లయ్య కుటుంభ భరోసా ఇంచార్జి ఎలిగేటి మల్లేశ్ ,కోర్ కమిటి అధ్యక్షులు కశావేని నాగరాజు ,ఉప కోశాధికారి నర్రా మహేందర్ ముఖ్య సలహాదారులు పులి శ్రీనివాస్ పెద్ది మల్లేశ్ ,మాదిరే సతీష్ కొండాప్రశాంత్ రాజేందర్ ,పులి వెంకటేష్ భీరం పోశెట్టి బుసారపు శేఖర్ గాండ్ల రాజశేఖర్ నవీన్ పటేరి మల్లేశ్ కామెర శ్రీనివాస్ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# పెంబి మండల కేంద్రంలో ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన సభ




**ఖానాపూర్ ఆగస్టు 19 (ప్రజా జ్యోతి)** ఖానాపూర్ నియోజకవర్గం లోని పెంబి గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ నిషేధంపై షాప్ యజమానులకు అవగాహన సభ బుధవారం నిర్వహించా రు. ఎంపీడీఓ పి.వి. రాజశేఖర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమం లో ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే అనర్థాలు, పర్యావరణంపై ప్రభావం గురించి వివరించారు. నిషేధిత ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు, ఇతర ప్లాస్టిక్ వస్తువులను వినియోగించకుండా పర్యావరణహిత ప్రత్యామ్నాయాలను ఉపయోగించాలని సూచించారు. గ్రామాన్ని ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.కార్యక్రమంలో ఎంపీవో అనిల్ సర్పంచ్ మల్లేపల్లి సత్యనారాయణ స్వామి ఉప సర్పంచ్ గోధూరి రజిత భూమేష్ పంచాయతీ కార్యదర్శి నరేష్ చారి పెంబి గ్రామపంచాయతీ వ వార్డ్ సభ్యులు, వివిధ షాపుల (దుకాణాల ) యజమానులు తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలోని తిరుపెల్లి వాడలో కమ్యూనిటీ కాంటాక్ట్

**తనిఖీలలో 179 ద్విచక్ర వాహనాలు, 5 ఆటోలు, 1 కార్ స్వాధీనం ముగ్గురిపై ఎక్సైజ్ కేసులు ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి**

**150 మంది పోలీసు సిబ్బందితో తెల్లవారుజామున విస్తృత తనిఖీలు నంబర్ ప్లేట్ లేని, ఫేక్ నంబర్ ప్లేట్ కలిగిన 2 బైక్స్ స్వాధీనం**

**గంజాయి, పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా,మట్కాలాంటి చట్టవ్యతిరేక కార్యకలా పాలపై హెచ్చరిక**

**ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలి, హెల్మెట్ ధరించాలి**



**ఆదిలాబాద్ బ్యూరో,ఆగష్టు 19, (ప్రజాజ్యోతి)** జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల్లో భద్రతాభావం పెంపొందించడం, నేరాలని యంత్రణ, ప్రజలతో పోలీసుల అనుసంధానాన్ని మరిం త బలోపేతం చేయడం లక్ష్యంగా బుధవారం జిల్లా కేం ద్రంలోని తిరుపల్లి, ఖిల్లా ఏ రియాలలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ఐపీఎస్ ఆదే శాలు మేరకు కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాన్ని తెల్ల వారుజామున నుండి నిర్వ హించినట్లు ఆదిలాబాద్ డి ఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉదయం 5 గంటల నుంచే సుమారు 150 మంది పోలీసు అధికారులు, సిబ్బంది ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా 179 ద్విచక్ర వాహనాలు, 5 ఆటోలు, 1 కార్, స్వాధీనం చేసుకున్నారు. ఫేక్ నెంబర్ ప్లేట్లు అమర్చిన రెండు ద్వి చక్ర వాహనాలను స్వాధీనం చేసుకొని, (బిఎన్ఎస్) సెక్ష న్ 318(4) ప్రకారం చీటింగ్ కేసులు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో అసాంఘిక, చట్టవ్యతిరేక కార్యకలాపాలను ఎట్టి ప రిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. ముఖ్యంగా ప్రభుత్వ రాయితీ (పిడి ఎస్) బియ్యాన్ని కొనుగోలు చేయడం, నిల్వ చేయడం, విక్రయించడం లేదా అక్రమంగా తరలించడం నేరమని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హె చ్చరించారు. అలాగే గంజాయి నిర్మూలనకు జిల్లా పోలీ సులు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారని, గంజాయి సేవించడం, నిల్వ ఉంచడం, రవాణా చేయడం, సరఫరా చే యడం లేదా విక్రయించడం వంటి చర్యలకు పాల్పడిన వారిపై కఠిన కేసులు నమోదు చేసి చట్టప్రకారం చర్య లు తీసుకుంటామని హెచ్చరించారు. సీసీటీవీ కెమెరాల ప్రాధాన్యత తెలియజేస్తూ కాలనీ మొత్తం కలిసికట్టుగా సిసిటీవీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొంటూ, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని సూచించారు. ప్రత్యేక తనిఖీల్లో భాగంగా అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ముగ్గురి నిందితుల వద్ద మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకొని కేసులు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడవద్దని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన కేసులు నమోదు చేసి కఠిన మైన చర్యలు తీసుకోబడ తాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి ఎం వెంకట నర్సయ్య, ఏఆర్ డిఎస్పి కమతం ఇంద్ర వర్ధన్, సిఐలు బి సునీల్ కుమార్, బి ప్రణయ్ కు మార్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు డి వెంకటి, టి. మురళి, ఎన్ చంద్రశేఖ ర్, ఎస్సైలు, రిజర్వ్ సిబ్బంది, పోలీసు అధి కారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అధికారం కోల్పోయి అసహనంతో బిఆర్ ఎస్ నాయకులు రాష్ట్ర ప్రభుత్వం పై దుష్ప్రచారం

**కళ్యాణలక్ష్మి, షాదీ ముబా రక్ పథకాలపై బి ఆర్ ఎస్ దుష్ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం**

**ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి బాలూరి గోవర్ధన్ రెడ్డి**

**ఆదిలాబాద్ బ్యూరో,ఆగష్టు 19, (ప్రజా జ్యోతి )**బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కేవలం తమ రాజకీయ లబ్ధి, మైలేజ్ కోసమే ప్రజా సంక్షేమ పథకాలపై అసత్యా లు ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బా లూరి గోవర్ధన్ రెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. బుదవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రం లోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పై బి ఆర్ ఎస్ నాయ కులు చేస్తున్న దుష్ప్రచారా న్ని తీవ్రంగా ఖండిస్తూ, వారి పైశాచిక ఆనందాన్ని ప్రజలు గమనిస్తున్నా రని హెచ్చరించారు. ఈ సందర్భంగా బా లూరి గోవర్ధన్ రెడ్డి మాట్లా డుతూ హైకోర్టు ఇచ్చిన ఉ త్తర్వులు కేవలం మధ్యంత ర ఉత్తర్వులు (ఇంటెరిమ్ ఆర్డర్) మాత్రమే అని, అది అంతిమ తీర్పు (ఫైనల్ ఆర్డ ర్) కాదని బి ఆర్ ఎస్ నా యకులు గ్రహించాలని అ న్నారు. కోర్టు ఆదేశాల ప్రకా రం సెప్టెంబర్ 9వ తేదీ లోగా కాంగ్రెస్ ప్రభుత్వం తరపున అధికారులు పక్కా ఆధారా లతో కౌంటర్ అఫిడవిట్ దా ఖలు చేయనున్నారని అ న్నారు.2014 నుండి 2023 వరకు పదేళ్ల పాటు అధికారంలో ఉన్న బి ఆర్ ఎస్ ప్ర భుత్వం, జీవోల (జి.ఓ. )ల ద్వారా అమలు చేసిన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ వంటి పథకాలకు చట్టభద్దత కల్పించడంలో పూర్తిగా విఫ లమైందని విమర్శించారు. గతంలో 'కాగ్' ఇచ్చిన నివే దికలో కూడా ఈ పథకాల అమలుకు చట్టబద్ధత లేదని, రూ. 13,500 కోట్లు ఖర్చు చేస్తే అందులో దాదాపు 5,552 మంది అనర్హులకు ని ధులు మళ్లాయని స్పష్టంగా పేర్కొన్న విషయాన్ని ఆయ గుర్తుచేశారు. కోర్టులో అడవిట్ దాఖలు చేయడం లో ఆలస్యం వహించిన అధి కారుల అలసత్వంపై రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి గౌరవ పొన్నం ప్రభాకర్ ఇప్ప టికే స్పందించారని, బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటా మని వెల్ల డించినట్లు తెలిపారు.గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు బిఆర్ఎస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పినా వారికి ఇంకా బుద్ధి రాకపోవడం విచారకరం అని అన్నారు. అధికారాన్ని కోల్పోయామనే బాధ కసి, దురుద్దేశంతోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై బురద జల్లే యత్నం చేస్తున్నారు. అని ఆయన ఏద్దేవా చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి సంపూర్ణంగా క ట్టుబడి ఉంది అని అలాగే రైతుల సంక్షేమానికి ప్రాధా న్యతనిస్తూ ధాన్యం కొనుగోలు, వ్యవసాయ ఉత్పత్తుల సేకరణ, చెల్లింపులను వేగ వంతం చేశామని, రైతుల ఖాతాల్లోకి నిధులు నేరుగా జమచేసే ప్రక్రియ నిరంతరం కొనసాగు తోందని వివరించారు. నాయకులు ఎన్నికుట్రలు, దుష్ప్రచారాలు చేసినా ప్రజలు వారి నాటకాలను న మ్మరని, కోర్టులో సరైన ఆధా రాలతో అఫిడవిట్ దాఖలు చేసి కళ్యాణలక్ష్మి, షాదీ ము బారక్ పథకాలను మరింత పారదర్శకంగా పేద ప్రజలకు అందిస్తామని బాలూరి గోవ ర్ధన్ రెడ్డి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమం లో అయన తో పాటు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఖిజార్ పాషా, జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ గౌలి సంజీవ్ కుమార్, జిల్లా కాంగ్రెస్ కోశాధికారి హిమభి షేక్ రెడ్డి, కాంగ్రెస్ సెక్రటరీ సి రాజుద్దీన్, మొయిన్, రాజా రెడ్డి, అఫ్రోజ్, రామ్ రెడ్డి, గో క భూమా రెడ్డి, కాంగ్రెస్ నా యకులు కార్యకర్తలు పాల్గొ న్నారు.



# ప్రభుత్వ విద్యా సంస్థల్లోనే మెరుగైన విద్య అందుతుంది

**జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**

**లక్ష్మణచందా కేజీబీవి ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**





**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఆగష్టు 19 ,( ప్రజాజ్యోతి ).**ప్రభుత్వ విద్యా సంస్థల్లోనే విద్యార్థులకు మంచి విద్య అందుతుందని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు.బుధవారం రాత్రి కలెక్టర్, లక్ష్మణచందా మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాల ఆవరణను పరిశీలించారు. పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది సంఖ్య, నేడు హాజరైన వారి వివరాలు, విద్యార్థులకు అందిస్తున్న భోజనం, విద్య, సౌకర్యాలు, తదితర వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి రోజూ విద్యార్థులకు అన్ని పూటలా మెనూ ప్రకారం భోజనం అందించాలని తెలిపారు. అన్ని తరగతులకు సమయానికి సిలబస్ పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన సౌకర్యాలు కల్పించాలన్నారు. పాఠశాల ఆవరణను నిరంతరం పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులతో కూడిన మెరుగైన విద్య అందుతుందని, విద్యార్థులంతా కష్టపడి చదివి ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు ఇంగ్లీషు కథలను చెప్పి, వాటికి సంబంధించి పరీక్ష నిర్వహించారు. పలువురు విద్యార్థులకు పెన్నులను బహుమతులుగా ఇచ్చారు. ఈ తనిఖీలో జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న, తహసిల్దార్ సరిత, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలలో నమ్మకం పెంచే విధంగా పోలీసు విధులను నిర్వర్తించాలి

**మండలంలో గంజాయి, గుడుంబా అసాంఘిక కార్యక లాపాలకు పూర్తిగా అడ్డుకట్ట వేయాలి**

**సిబ్బంది పనితనం మరింత మెరుగుపడాలి**

**ఓపెన్ డ్రింకింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, ఫేక్ నెంబర్ ప్లేట్స్ జర గకుండా పర్యవేక్షించాలి**

**స్టేషన్ రికార్డులను ఎప్పటి కప్పుడు నవీకరిస్తూ, పెండెన్సీ లేకుండా చూడాలి**

**సిరికొండ పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్**



**సిరికొండ, ఆగష్టు 19, (ప్రజా జ్యోతి )** ప్రజలలో నమ్మకం పెంచే విధంగా పోలీసులు విధులను నిర్వర్తించాలని, మండలంలో గంజాయి, గుడుంబా, అసాంఘిక కార్యకలా పాలకు పూర్తిగా అడ్డుకట్ట వేయాలని, సిబ్బంది పనిత నం మరింత మెరుగుపడాల ని జిల్లా ఎస్పీ అఖిల్ మహా జన్ సూచించారు. ఆదిలాబాద్ జిల్లా మారు మూల సిరికొండ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా జిల్లా ఎస్పీ అఖి ల్ మహాజన్ సందర్శించి తనిఖీ చేశారు. మొదటగా పో లీస్ స్టేషన్ చుట్టూ తిరిగి స్టేషన్లోఉన్న వాహనాలను, పరిశుభ్రతను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ ఆవరణ లో ఉన్న వాహనాల స్థితి గ తులపై ఆరా తీశారు. సిబ్బంది విధులను పట్టికను స్టేషన్ రికార్డులను పూర్తిగా పరిశీలించారు. ఈ సంద ర్భంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ పో లీస్ స్టేషన్ పరిధిలో గంజా యి, గుడుంబా లాంటి ఆసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పర్యవేక్షించాలన్నారు. పోలీస్ స్టేషన్ సి బ్బంది విధులు మెరుగుప డాలని సిబ్బంది మరింత క్రమశిక్షణతో ప్రతిరోజు విధులను నిర్వర్తించాలని సూచించారు. మండల పరిధిలో ప్రజలతో సత్సంబంధాలను ఏర్పరచుకోవాలని గ్రామాలను సందర్శిస్తూ ఉండాలని తెలిపారు. ప్రతి గ్రామానికి విలేజ్ పోలీస్ అధికారిని కేటాయించి గ్రామం యొక్క పూర్తి సమాచారాన్ని సేకరించాలని సమాచార వ్యవస్థను పటిష్టం చేసుకోవాలని తెలిపారు. మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని ప్రజలకు అవగాహన కల్పించి, చైతన్య పరచాలని సూ చించారు. ప్రజలలో పోలీసుల పట్ల ఉన్న గౌరవాన్ని నమ్మకాన్ని పెంచే విధంగా దర్యాప్తులను చేపట్టి, పోలీస్ స్టేషన్లో ఎలాంటి పెండె న్సీ లేకుండా రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ ఉండాలని తెలిపారు. పోలీ స్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదు దారుల పట్ల గౌరవంగా వ్య వహరిస్తూ బాధితుల సమ స్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించే దిశగా సిబ్బందిని కేటాయిస్తూ వారికి శాశ్వత పరిష్కారం చూపించాలి అని తెలిపారు. సిబ్బంది మంచి ప్రవర్తన, క్రమశిక్షణను కలిగి ఉండాలని నిధుల లో నిర్లక్ష్యం వహించకూడదని తెలిపారు. చిన్నచిన్న నేరాలు జరిగినప్పుడే వాటిని అరికట్టాలని సూచించారు. కోర్టు డ్యూటీ అధికారి విధులను పర్యవేక్షిస్తూ రికార్డుల నవీకరణ జరగాలని వారిం ట్లు, సమన్సు జారీ చేస్తూ నేరస్తులకు శిక్షలు పడేవిధంగా కృషి చేయాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలిస్తూ రౌడీషీట ర్లను, సస్పెక్ట్ షీట్లనుతరచూ తనిఖీ చేస్తూ ఉండాలని, వారి స్థితిగతులను తెలుసుకుంటూ ఉండాలని తెలిపారు. మండల పరిధిలో సాయంత్రం సమయాలలో డ్రం క్ అండ్ డ్రైవ్ నిర్వహించాలని, ఓపెన్ డ్రింకింగ్ జరగ కుండా పట్టిష్టమైన చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్ర మంలో ఉట్నూర్ ఏఎస్పిరు త్వీక్ సాయి కొట్టే ఐపీఎస్, ఇచ్చోడ రూరల్ సీఐ సిహెచ్ రమేష్, ఎస్ఐ బి విక్రమ్, సి బ్బంది తదితరులు పాల్గొ న్నారు.

## ఇతరుల వాహన నంబర్ ప్లేట్ వినియోగించిన వ్యక్తి అరెస్టు.. రిమాండ్

**వాహన చలాన్లు తప్పించు కునేలా ఇతరులకు చలాన్లు పడేలా నేరానికి పాల్పడ్డ నిందితుడు**

**ద్విచక్ర వాహనం సీజ్ సిరికొండ ఎస్సై బి విక్రమ్**







**సిరికొండ, ఆగష్టు 19, (ప్రజా జ్యోతి )** ఇతరుల వాహన నంబర్ ప్లేట్ వినియోగించి వాహనాన్ని నడుపుతున్న వ్యక్తి అరెస్టు చేసి రిమాండ్ కు పంపినట్లు సిరికొండ ఎస్సై విక్రం తెలిపారు. వాహన చట్టాలను తప్పించుకునేలా ఇతరులకు చాలా అన్న పడేలా నీరానికి పాల్పడ్డ నిందితున్ని పట్టుకొని వాహనాన్ని సీజ్ చేసినట్టు తెలి పారు.సిరికొండ ఎస్సై బి. విక్రమ్ తెలిపిన వివరాల ప్రకారం భీం పూర్ మండలం గోనా గ్రామానికి చెందిన సయ్యద్ మొహీన్ తన కు జదీ ద్విచక్ర వాహనం కలదు. అయితే 03.07.2026న సిరి కొండ మండలంలో హెల్మెట్ లేకుండా వాహనం నడిపినట్లు అతని వాహనం నంబర్పై ట్రాఫిక్ చలాన్ జా రీ అయింది. తాను ఆ సమయంలో సిరికొండకు వెళ్లలేదని, తన వాహనాన్ని అక్కడ ఉపయోగించలేదని ఫిర్యాదుదారు పోలీసులకు తెలిపారు. విచారణ చేపట్టిన పోలీసులు దశ్నాపూర్గూడ గ్రామానికి చెందిన నిందితుడు పచ్పుటే కృష్ణ (26) ఇత రుల వాహన నంబర్ ప్లేట్ను ఉపయోగిస్తూ వాహన చలాన్లను తప్పించుకునేలా, ఇతర వాహన యజమానులకు చలాన్లు పడేలా చేస్తు న్నట్లు గుర్తించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి నిందితుడు పచ్పుటే కృష్ణను అరెస్టు చేసి రిమాండ్కు తరలించారు. నిందితుడి ద్విచక్ర వాహనాన్నిపో లీసులు సీజ్ చేశారు. ఇతరుల వాహనాల రిజిస్ట్రేషన్ నంబర్లులే దా నంబర్ ప్లేట్లను అక్రమంగా ఉపయోగించి చట్టాన్ని ఉల్లం ఘిస్తే కఠిన చర్యలు తప్పవని సిరికొండ ఎస్సై బి.విక్రమ్ హెచ్చరించారు

## లక్ష్మణ చాందలో ఘనంగా ఫోటోగ్రఫీ దినోత్సవం



**లక్ష్మణ చాంద, ఆగష్టు 19 (ప్రజా జ్యోతి)** లక్ష్మణ చాంద మండల కేంద్రంలో బుధవారం రోజున ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని ఫోటో, వీడియో గ్రాఫర్స్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. కెమెరా సృష్టికర్త లూయిస్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఫోటో,వీడియో మండల అధ్యక్షులు వై డి రాజు జెండాను ఆవిష్కరించారు. అనంతరం స్వీట్లను పంపిణీ చేశారు. యూనియన్ సభ్యులు జై ఫోటోగ్రఫీ అంటూ నినాదాలు చేశారు. అనంతరం ఒకరికొకరు పరస్పరం కౌగిలించుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఫోటోగ్రఫీ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

# పోస్టల్ శాఖలో ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించి రూ.1 లక్ష మోసం

నిందితునిపై గుడిహత్నూర్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు

నిందితుడి అరెస్ట్ రిమాండ్ కు తరలింపు

ఉట్నూర్ ఏఎస్పీ రుత్విక్ సాయి కొట్టే ఐపీఎస్



**ఆదిలాబాద్ బ్యూరో,ఆగస్టు 19,( ప్రజా జ్యోతి )**గుడిహత్నూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోస్టల్ శాఖలో ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించి రూ.1 లక్ష తీసుకుని మోసం చేసిన ఘటనపై కేసు న మోదు చేసి, నిందితుడు గుడిహత్నూర్ మండలం మన్నూర్ గ్రామానికి చెందిన ఎ1 పడ్ రాజు తండ్రి కి. శే రఘునాథ్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఉట్నూర్ ఏఎస్పీ రుత్విక్ సాయి కొట్టే ఐపీఎస్ తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం మన్నూర్ గ్రామానికి చెందిన భూరే స్వప్నిల్‌కు అదే గ్రామానికి చెందిన నిందితుడు పడ్ రాజు పోస్టల్ శాఖలో ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించాడు. ఇందుకోసం రూ.1 లక్ష ఇవ్వాలని కోరగా, 11.05.2018న బాధి తుడు తన తల్లి తేజమ్మ తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఖాతా నుంచి నిందితుడి ఖాతాకు రూ.1 లక్ష బదిలీ చేశాడు. అయితే డబ్బులు తీసు కున్నప్పటికీ ఉద్యోగం ఇ ప్పించకుండా, తీసుకున్న నగదును తిరిగి ఇవ్వకుండా మోసం చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.ఈ మేరకు గుడిహత్నూర్ పోలీస్ స్టేష న్‌లో క్రైమ్ నంబర్ 231/ 2026, సెక్షన్ 420 ఐపిసి కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా నిందితు డిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఏఎస్పీ తెలిపారు. ప్రజలు ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పే మధ్యవర్తులు, వ్యక్తులను నమ్మి డబ్బులు చెల్లించవద్దని, ప్రభుత్వ ఉద్యోగాల విషయంలో అధికారిక నోటిఫికేషన్లు, నియా మక ప్రక్రియను మాత్రమే విశ్వసించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గుడిహ త్నూర్ ఎస్సై ఎల్ శ్రీకాంత్ సిబ్బంది తదితరులు పాల్గొ న్నారు.

# హరీష్ రావు అరెస్టు అప్ర జాస్వామికం

ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తే అరెస్టులు చేస్తారా…?

మాజీ మంత్రి జోగు రామన్న



**ఆదిలాబాద్ బ్యూరో,ఆగస్టు 19, (ప్రజా జ్యోతి )**కిమ్స్ ఆసుపత్రిని సందర్శించి అక్కడ చికిత్స పొందు తున్న రోగులను కలిసి వారి ఆరోగ్య పరిస్థితి, ఆసుపత్రిలో నెలకొన్న పరిస్థితులను తెలుసుకునేందుకు వెళ్తున్న మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎ మ్మెల్యే హరీష్ రావును పో లీసులు ముందస్తుగా హౌస్ అరెస్టు చేయడాన్ని మాజీ మంత్రి జోగు రామన్న తీవ్రంగా ఖండించారు. ప్రజల సమస్యలను తెలుసు కు నేందుకు ఆసుపత్రికి వెళ్తున్న ప్ర తిపక్ష నాయకుడిని అడ్డుకో వడం పూర్తిగా అప్రజాస్వా మికమని ఆయన మండి ప డ్డారు. ప్రజల పక్షాన నిలబడి ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్ని స్తున్న బీఆర్ఎస్ నాయకుల గొంతును అరెస్టులు, నిర్బంధాలతో అణచివేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని జోగు రామన్న ఆరో పించారు. ఆసుపత్రిని సందర్శిస్తే ప్రభుత్వ లోపాలు, వైఫ ల్యాలు బయటపడతాయనే భయంతోనే హరీష్ రావును పోలీసులు అడ్డుకున్నారని విమర్శించారు. ప్రజలకు అందాల్సిన సంక్షేమ పథ కాలు సక్రమంగా అమలు చేయాల్సిన ప్రభుత్వం, ప్రజా సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందని అన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే ప్రతి పక్ష నాయకులపై ముందస్తు అరెస్టులు, హౌస్ అరెస్టులకు పాల్పడుతున్నారని మండిపడ్డారు.హౌస్ అరెస్టులు పోలీసుల నిర్బంధాలతో ప్రతిపక్ష గొంతును అణచివేయడం సాధ్యం కాదని జోగు రామన్న స్పష్టం చేశారు. ప్రతిపక్ష నాయకులను పోలీసులు అడ్డుకున్నంత మాత్రాన వాస్తవాలు అబద్ధాలుగా మారవని ప్రజలకు అన్ని విషయాలు తెలుసని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజల్లో ఇప్పటికే తీవ్ర వ్యతిరే కత ఏర్పడిందని, రానున్న రోజుల్లో ప్రజలే ఆ పార్టీకి తగిన గుణపాఠం చెబుతారని మాజీ మంత్రి జోగు రామన్న హెచ్చరించారు.

# మండలంలో బంద్ సంపూర్ణం

## ఆదివాసి ఉద్యోగ హక్కుల కోసం

## తుడుందెబ్బ ఆధ్వర్యంలో నిరసన



**వాంకిడి ఆగస్టు 19 ప్రజా జ్యోతి** పోలీస్ రిక్రూట్‌మెంట్‌లో ఏజెన్సీ ప్రాంత ఆదివాసి యువతకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ తుడుందెబ్బ పిలుపు మేరకు వాంకిడి మండలంలో చేపట్టిన ఏజెన్సీ బంద్ సంపూర్ణంగా జరిగింది ఆదివాసి యువత విద్యార్థులు వ్యాపారులు ప్రజలు బంద్‌కు మద్దతు తెలిపారు ఈ సందర్భంగా తుడుందెబ్బ నాయకులు మాట్లాడుతూ గతంలో ఏజెన్సీ యువతకు పోలీస్ నియామకాల్లో అమలైన 75 శాతం ప్రత్యేక రిజర్వేషన్‌ను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు ఏజెన్సీ ప్రాంత యువత ఉద్యోగ హక్కులను ప్రభుత్వం పరిరక్షించాలని విజ్ఞప్తి చేశారు మండలంలోని పలు ప్రాంతాల్లో వ్యాపార సంస్థలు స్వచ్ఛందంగా మూసివేసి బంద్‌కు సంపూర్ణ మద్దతు ఆదివాసి యువత భవిష్యత్తు కోసం ప్రభుత్వం తక్షణమే స్పందించి న్యాయం చేయాలని నాయకులు కోరారు

## పీ ఏ సీ ఎస్ చైర్ పర్సన్ గా చెల్లా నాగభూషణం.



**లక్షెట్టిపేట, ఆగష్టు 19(ప్రజాజ్యోతి ):** మండలంలోని జెండా వెంకటాపూర్ రైతు సహకార సంఘం నూతన చైర్ పర్సన్ గా పట్టణానికి చెందిన చెల్ల నాగభూషణం బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. సభ్యులుగా కేతిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, నస్పూరి సత్యం, సంఘం శ్రీనివాస్, గంగినేని హరీష్, భాగ్యమ్మ, సువర్ణ, సుధాకర్, జగ్గన్న, రాజయ్య, లింగయ్య, రత్తయ్య, జంగు ప్రమాణ స్వీకారం చేశారు. కాగా, గుల్లకోట చైర్ పర్సన్‌గా పెయ్యాల దేవేందర్ రెడ్డి తో పాటు సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ సమక్షంలో పాలక వర్గాలకు నియామక పత్రాలు అందజేశారు. పలువురు నాయకులు, కార్యకర్తలు నూతన పాలక వర్గాలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్టీఏ మెంబర్ అంకతి శ్రీనివాస్, పార్టీ మండల అధ్యక్షులు, వెంకట్రావ్ పేట్ సర్పంచ్ నలిమేల రాజు, నాయకులు పూర్ణ చందర్‌రావు, దొంత నర్సయ్య, పింగళి రమేష్, మోహన్, సుమన్, సుధాకర్, అనుమాల వేణు తదితరులు పాల్గొన్నారు.

## గనుల మూసివేత ప్రభావిత ప్రాంతాల్లో పరిరక్షణ చర్యలు చేపట్టాలి

కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డి



**మంచిర్యాల, 19, ఆగస్టు (ప్రజాజ్యోతి):** బొగ్గు గనుల మూసివేతతో ప్రభావితమ య్యే ప్రాంతాల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేప ట్టాలని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డి అధికారు లను ఆదేశించారు. బుధవారం దేశవ్యాప్తంగా కోల్ ఇండియా, నైవేలి లిగ్నైట్ కార్పొరేషన్, ఇతర బొగ్గు సంస్థలు, సింగరేణి ప్రభావిత జిల్లాలకు చెందిన జిల్లా కలెక్టర్లు, సంబంధిత నోడల్ అధికారులతో గనుల మూసివేత ప్రభావాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ గనుల మూసివేత సమయంలో పర్యావరణ పరిరక్షణకు ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు. గనుల మూసివేత అనంతరం పరిసర ప్రాంతాలపై పడే ప్రభా వాన్ని తగ్గించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. ముఖ్యంగా గనుల మూసివేత కారణంగా ప్రభావితమయ్యే పరిసర గ్రామాల ప్రజలకు ప్రత్యా మ్నాయ ఉపాధి అవకాశాలు కల్పించడం, వారి జీవనోపాధిని మెరుగుపరచడం, సామాజిక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం పై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. రాములు మాట్లాడుతూ, జిల్లాలోని శ్రీరాంపూర్, మందమర్రి ఏరియాల్లో చేపడుతున్న గనుల మూసివేతకు సంబంధించిన కార్యకలాపాలు, ప్రభావిత గ్రామాల్లో సామాజిక అభివృద్ధి, ప్రజలకు ఉపాధి కల్పనకు సంబంధించి చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో మైన్స్ ఏడీ జగన్మోహన్, పర్యవేక్షకులు మధుసూదన్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ఐవీ, ఎయిడ్స్‌పై అవగాహన పెంచాలి

**ప్రజలకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి కలెక్టర్ హరిత**



**ఆసిఫాబాద్, ఆగస్టు 19 ప్రజా జ్యోతి** హెచ్ఐవీ, ఎయిడ్స్, లైంగిక సంక్రమిత వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు విస్తృతంగా కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె.హరిత సూచించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్‌లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. నాగేంద్ర, ఇతర వైద్యాధికారులతో కలిసి అవగాహన ప్రచార గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థల ఆధ్వర్యంలో లైంగిక సంక్రమిత వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. హెచ్ఐవీ, ఎయిడ్స్ వ్యాధులపై ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించి, వ్యాధి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలన్నారు. వ్యాధులకు సంబంధించిన సందేహాలు, ప్రమాద అవకాశాలు, పరీక్షలు తదితర వివరాలను తెలుసుకునేందుకు ప్రచారంలో ఉన్న క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి సమాచారం పొందవచ్చని తెలిపారు. ప్రజలు వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు కార్యక్రమంలో వైద్యులు, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను నిలిపివేయలేదు

**బీఆర్ఎస్ తప్పుడు ప్రచారాన్ని ఖండించిన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుజాయిత్ ఖాన్**



**ఆసిఫాబాద్ ఆగష్టు 19 ప్రజా జ్యోతి** కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం నిలిపివేసిందంటూ బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న ప్రచారాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మహమ్మద్ సుజాయిత్ ఖాన్ ఖండించారు. ప్రభుత్వం ఈ పథకాలను కొనసాగిస్తోందని, అర్హులైన లబ్ధిదారులకు ప్రయోజనం అందించేందుకు చర్యలు తీసుకుంటోందని తెలిపారు. రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజల్లో అపోహలు సృష్టించడం సరికాదన్నారు. ఇటీవల కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్‌కు సంబంధించిన చెక్కులు కెరమెరి తహసీల్దార్ కార్యాలయానికి వచ్చినప్పటికీ, సుమారు నెల రోజుల పాటు అక్కడే ఉన్నాయని ఆరోపించారు. ప్రోటోకాల్ పేరుతో చెక్కులను సకాలంలో పంపిణీ చేయకుండా జాప్యం చేయడంపై ఎమ్మెల్యే బాధ్యత వహించాల్సి ఉంటుందా? అని ప్రశ్నించారు. చెక్కుల గడువు ముగియడానికి ఒక్కరోజు ముందు హడావుడిగా లబ్ధిదారులకు పంపిణీ చేశారని తెలిపారు. మరుసటి రోజు బ్యాంకులకు వెళ్లిన లబ్ధిదారులకు చెక్కుల ఎక్స్‌పైరీ తేదీ ముగిసిందని చెప్పడంతో సుమారు 100 మంది ఇబ్బందులు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించే పథకాల చెక్కుల పంపిణీలో జాప్యానికి బాధ్యులెవరో అధికారులు, ప్రజాప్రతినిధులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ తప్పుడు ప్రచారాన్ని మానుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాథోడ్ శంకర్ నాయక్, మొహర్లే బాపురావు, గోగర్ల రాజయ్య, సిడాం జగన్నాథ్‌రావు, దుర్గం దిలీప్, కోట్రంగే హనుమంతు, పిట్ల గిడ్డప్ప, చెల్ల దుర్గన్న, పెందుర్ వినేష్, కొమురం దేవేందర్, పొర్ల వెంకటేష్, భూపేందర్, షేక్ మహమ్మద్, అయూబ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ రిజిస్ట్రేషన్‌తో భూ మోసం

**రెండు కేసుల్లో.. నలుగురు నిందితులు, నలుగురు అరెస్ట్ మావల సీఐ బీడీ ప్రేమ్ కుమార్**

**మావల పోలీస్ స్టేషన్ పరిధిలో ఒకే ప్లాట్‌ను రెండు సార్లు విక్రయించిన ఘటన**




**ఆదిలాబాద్ బ్యూరో,ఆగష్టు 19, (ప్రజా జ్యోతి )** మావల సిఐ బిడి ప్రేమ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మావల పోలీస్ స్టేషన్ పరిధిలోని బట్టి సావర్గాం గ్రామంలో ఒకే ప్లాట్‌ను రెండు సార్లు రిజిస్ట్రేషన్ చేసి మోసానికి పాల్పడిన ఘటనపై ముగ్గురు వ్యక్తులపై కేసు న మోదు చేశారు. బట్టి సావ ర్గాం గ్రామంలోని సర్వే నంబర్ 54/1, 54/2లో ఉన్న ప్లాట్ నంబర్ 66ను ఫిర్యాదు దారు 1997లో రిజిస్టర్ సేల్ డీడ్ ద్వారా కొనుగోలు చేశారు. అయితే అదే ప్లాట్‌ను 2011లో మరో వ్యక్తికి విక్రయించినట్లు ఫిర్యాదు అందింది. అనంతరం ఆస్థలం పలువురి పేర్లపై రిజిస్ట్రేషన్ అయినట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. ఫిర్యాదు దారుడికి నష్టం కలిగించే విధంగా తప్పుడు పత్రాలతో ప్లాట్‌ను బదలాయించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కేసులో రెండవసారి ప్లాటును తప్పుడు పత్రాల తో బదలాయించిన ముగ్గురు పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.ఎ1. యెల్పెద్ది నర్సారెడ్డి (64), రామ్ రెడ్డి, బట్టిసవర్గాం గ్రామం.ఎ2. యెల్మవార్ వెంకట్ రె డ్డి(70) రాజా రెడ్డి, న్యూ హౌసింగ్ బోర్డు కాలనీ, మావల.ఎ3. తడ్సేన వెంకట్ రెడ్డి (72) దివంగత రాఘువులు, బట్టి సావర్గాం గ్రామం.రెండవ కేసు మరో భూ మోసం కేసులో ఒకరిపై కేసు నమోదు చేసి నట్లు తెలిపారు.రెండవ కేసులో, బట్టిసవర్గం శివారులోని సర్వే నంబర్ 27/బిలో ప్లాట్ నంబర్ 55ను ఫిర్యా దుదారు తండ్రి 2002లో రిజిస్టర్ సేల్ డీడ్ ద్వారా కొనుగోలు చేసి అప్పటి నుంచి కుటుంబం ఆధీనంలో ఉంచుకున్నారు. అయితే 2025లో విక్రయించేందుకు ఎన్‌కంబ రెన్స్ సర్టిఫికెట్ పరిశీలించగా, అదే ప్లాట్‌ను 1991లో నేనల్ల గణపతి రెడ్డి జీపీఏ ద్వారా మరో వ్యక్తికి విక్రయించినట్లు గుర్తించారు. ఈ విషయంపై ప్రశ్నించగా నింది తుడుతాను ఎలాంటి జీపీఏ ఇవ్వలేదని చెప్పిన ట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఒకే ప్లాట్‌పై వేర్వేరులా వాదేవీలు జరిపి మోసానికి పాల్పడినట్లు ఫిర్యాదు అందడంతో క్రైం నంబర్ 441/ 2026, సెక్షన్ 420 ఐపీసీ కింద నల్ల గణపతి రెడ్డి పై కేసు నమోదు చేశారు. భూముల క్రయవిక్రయాల సమయంలో రిజిస్ట్రేషన్ పత్రా లు, ఎన్‌కంబరెన్స్ సర్టి ఫికెట్, సంబంధిత రెవెన్యూ రికార్డులను పూర్తిగా పరి శీలించిన తర్వాతే లావాదే వీలు నిర్వహించాలని సూ చించారు. రెండు కేసుల్లోనూ సమగ్ర దర్యాప్తు కొన సాగుతోందని తెలిపారు.

# విద్యార్థులకు రుచికరమైన, నాణ్యమైన ఆహారం అందించాలి

## జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య



**మంచిర్యాల, 19, ఆగస్టు (ప్రజా జ్యోతి):** ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదువుతున్న విద్యార్థులకు సకాలంలో రుచికరమైన, పోషక విలువలు కలిగిన నాణ్యమైన ఆహారాన్ని అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య అన్నారు. బుధవారం మంచిర్యాల పట్టణంలోని కేంద్ర వంటశాలను మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అన్వేష్, అసిస్టెంట్ కమిషనర్‌లతో కలిసి సందర్శించారు. వివిధ విద్యా సంస్థలకు అల్పాహారం, జూనియర్ కళాశాలలకు మధ్యాహ్న భోజనం పంపిణీకి సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా సంస్థల్లో విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించే విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదన్నారు. హరే కృష్ణ మూవ్‌మెంట్ చారిటబుల్ ఫౌండేషన్, అక్షయ పాత్ర ఫౌండేషన్, మన్నా ట్రస్ట్ ప్రతినిధులతో మాట్లాడి జిల్లాలోని అన్ని ప్రభుత్వ సంబంధిత విద్యా సంస్థలకు అందించే అల్పాహారం, మధ్యాహ్న భోజనం సక్రమంగా, నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం నూతన ప్రభుత్వ ఆసుపత్రిలోని బిఈఆర్‌ఎ గదిని ఆర్ఎంఓ, ఈఎన్‌టి వైద్య నిపుణులు, డిఆర్‌డిఎ సదరం అధికారులతో కలిసి సందర్శించారు. బిఈఆర్ఎ గదిలో అందుబాటులో ఉన్న సౌకర్యాలు, ఎదురవుతున్న సమస్యలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. గుర్తించిన సమస్యలను సంబంధిత గుత్తేదారుతో మాట్లాడి తక్షణమే పరిష్కరించాలని, అవసరమైన పనులను ఎలాంటి జాప్యం లేకుండా పూర్తి చేసి సేవలు సక్రమంగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం విద్యాశాఖ సమన్వయంతో ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల కోసం నిర్వహిస్తున్న సదరం ప్రత్యేక శిబిరాన్ని మంచిర్యాల ఆర్ఎంఓ, సదరం అధికారులు, కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారులతో కలిసి సందర్శించారు. శిబిరంలో జరుగుతున్న ఏర్పాట్లు, ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు అందిస్తున్న సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు అవసరమైన ధ్రువపత్రాలు, వైద్యపరమైన అంచనాలు, ఇతర సేవలు సులభంగా, సకాలంలో అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. పిల్లలు, వారి తల్లిదండ్రులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా శిబిరాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని, అర్హులైన ప్రతి ఒక్కరికీ అవసరమైన సేవలు అందేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో పురోగతి సాధించాలి

**జిల్లా కలెక్టర్ కె.హరిత**




**ఆసిఫాబాద్ ఆగస్టు 19,ప్రజా జ్యోతి** నిరుపేదల సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో మొదటి విడత ఇండ్ల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్‌తో కలిసి జిల్లాలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారులు గృహ నిర్మాణ శాఖ ఇంజనీర్లు, పురపాలక సంఘాల కమిషనర్లతో ఇందిరమ్మ ఇండ్ల మొదటి విడతలో పురోగతి, 2వ విడత జాబితాపై జూన్ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల పథకం మొదటి విడతలో జిల్లాలో 8 వేల 851 ఇండ్లు మంజూరు య్యాయని, ఇంకా 1 వేయి 100 ఇండ్ల పనులు ప్రారంభం కాలేదని, ఇందుకు గల కారణాలను నివే దిక రూపంలో సమర్పిం చాలని, వెంటనే ఇండ్ల పనులు ప్రారం భించాలని తెలిపారు. బేస్మెంట్, రూఫ్, స్లాబ్ లెవెల్ ఇండ్ల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని, నిర్మాణ పనులలో పురోగతి సాధించాలని తెలిపారు. 2వ విడత ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో ఏ ఒక్క అనర్హులు ఉండకూడదని, అర్హులు మాత్రమే జాబితాలో ఉండేలా చూడాలని తెలిపారు. గుడిసెలలో నివసించే వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కోసం అనేక దరఖాస్తులు వస్తున్నాయని, వాటిని క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హుల పేర్లను గ్రామ సభ నిర్వహించి తీర్మానాలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి లబ్ధిదారుడి ఇంటికి వెళ్లి క్షేత్రస్థాయిలో పరిశీలించా లని, మున్సిపాలిటీలలో రూఫ్ బలంగా ఉండి పైన స్లాబ్ వేసుకునే అర్హులైన వారిని గుర్తించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ ప్రకాష్ రావు, మేనేజర్ పుష్పలత, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, గృహ నిర్మాణ శాఖ ఎ. ఈ.లు తదితరులు పాల్గొన్నారు

# డివైఎఫ్ఐ జిల్లా 4వ మహాసభలను జయప్రదం చేయండి

**తిర్యానిలో కరపత్రాలను విడుదల చేసిన డివైఎఫ్ఐ**

**జిల్లా అధ్యక్షులు గెడం టికానంద్**



**ఆగస్టు19, సిర్పూర్ (టి) కానిస్టేన్సీ కరస్పాండెంట్ ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా తిర్యణి మండలంలో డివైఎఫ్ఐ మహాసభల కరపత్రాల విడుదల చేసిన డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గేడం టీకానంద్.ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు టీకానంద్ మాట్లాడుతూ భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ)1980 వ సంవత్సరంలో ఏర్పడిందని అన్నారు. విద్యా ఉద్యోగ ఉపాధిపై యువజన సమస్యల పై పోరాటాలు నిర్వహిస్తుందని అన్నారు. కుమురం భీం జిల్లాలో నిరుద్యోగం ఉపాధి అవకాశాలు కల్పించాలని పోరాటాలు నిర్వహిస్తుందని అన్నారు వీటితోపాటు విభజన సమస్యలు మరియు డ్రగ్స్ నిర్మూలనకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తూ యువత విద్యార్థులు చెడువసనాలకు దూరంగా ఉండేలా చూస్తుందని అన్నారు యువత ను ఉత్తేజపరుస్తూ జిల్లాలో క్రీడాలు నిర్వహిస్తుందని. సేవా కార్యక్ర మంలో భాగంగా గర్భిణీ మహిళలకు రక్తహీనతతో బాధపడుతున్న మహిళలకు బ్లడ్ డొనేట్ క్యాంపులు నిర్వహిస్తుందని అన్నారు. అదే విధంగా క్రీడలు నిర్వహిస్తూ యువజన రంగ సమస్యలపై పోరాడు తుందన్నారు.కుమురం భీం జిల్లా వ్యాప్తంగా ఉన్న నిరుద్యోగులు, విద్యార్థులు యువత మేధావులు 22, 23 తేదీలలో జరిగే డివైఎఫ్ఐ జిల్లా 4వ మహాసభలను జయప్రదం చేయాలనీ అన్నారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ తీర్యని మండల కార్యదర్శి రాజేశ్వర్. అభిరామ్ సాత్విక్. రణాప్రతాప్ జే.సన్నీకుమార్ పాల్గొనరు

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్సిసి ఎంపిక ప్రక్రియ

**గోదావరిఖని :** ప్రభుత్వ డిగ్రీ కళాశాల, గోదావరిఖనిలో ఈ రోజు మొదటి సంవత్సరానికి గాను ఎన్సిసి (బెఅఅ )ఎంపిక ప్రక్రియ పూర్తి చేశారు. మొత్తం 23 ఖాళీలకు గాను 45 మంది విద్యార్థులు పోటీ పడగ 11 మంది అమ్మాయిలు మరియు 12 మంది అబ్బాయిలు ఎంపిక అయ్యారు. ఎంపిక ప్రక్రియను కళాశాల ఎన్సిసి అధికారి లెఫ్టినెంట్ భూక్యా తిరుపతి మరియు 9 తెలంగాణ బెటాలియన్ సుబేదార్ రమేష్ థాపా పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ జై కిషన్ ఓఝా మాట్లాడుతూ ఎన్సిసి లో చేరిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఎన్సిసి వల్ల క్రమశిక్షణ మరియు సమయపాలన అలవడుతుందని తెలిపారు. భవిష్యత్తులో ఉన్నత స్థాయి చేరుకోవడానికి ఎన్సిసి తోడ్పడుతుందని అధికారులు పేర్కొన్నారు.

## ఘనంగా187 వ ప్రపంచ ఫోటోగ్రఫీ డే వేడుకలు

**గోదావరిఖని :** స్థానిక ఫోటో భవన్ లో 187 వ ప్రపంచ ఫోటోగ్రఫీ డే వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ వేడుకలలో ముందు కెమెరా సృష్టికర్త లూయిస్ డాగురె చిత్రపటానికి పూలమాల సమర్పించి తెలంగాణ రాష్ట్ర ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జెండా ఆవిష్కరణ ఇద్దరు సీనియర్ ఫోటోగ్రాఫర్లు కొండ శ్రీశైలం, గడ్డం బ్రహ్మచారి దంపతులకు శాలువాతో,సన్మాన పత్రంతో, పట్టుబట్టలతో ఘనంగా సన్మానించడం జరిగింది.అనంతరం ప్రపంచ ఫోటోగ్రఫీ డే కేకు ను కట్ చేసి చేసి మిఠాయిలు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శి కోశాధికారులు శనగరపు మల్లేష్ ,దుస్సా మహేష్, రామగిరి శ్రీనివాస్ కన్వీనర్ ఎలగందుల శ్రీనివాస్, బండారి ప్రసాద్, ఎర్ర పవన్ కళ్యాణ్ లతో పాటు సీనియర్ ఫోటోగ్రాఫర్లు మరియు అసోసియేషన్

## విద్య, ఉపాధి, వ్యవస్థాపకతతోనే బంగారు భవిష్యత్తు



**మంచిర్యాల, 19 ఆగస్టు (ప్రజా జ్యోతి):** మంచిర్యాల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో బుధవారం మొదటి సంవత్సరం విద్యార్థినులకు తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. కళాశాల కంప్యూటర్ ల్యాబ్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి టాస్క్ జిల్లా మేనేజర్ సాయి కుమార్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థినులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సాయి కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు 3ఈలు విద్య (ఎడ్యుకేషన్), ఉపాధి (ఎంప్లాయ్‌మెంట్), వ్యవస్థాపకత (ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్) ఎంతో కీలకమని తెలిపారు. బిజినెస్ స్టార్టప్‌ల ద్వారా లభించే అవకాశాలను సద్వినియోగం చేసుకోవడంతో పాటు నూతన వ్యాపార ఆలోచనలను ఎలా అభివృద్ధి చేసుకోవాలో వివరించారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో మంచి ఉద్యోగం సాధించాలంటే టెక్నికల్ స్కిల్స్‌తో పాటు కమ్యూనికేషన్ స్కిల్స్‌ను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఇంటర్వ్యూలను ఆత్మవిశ్వాసంతో ఎదుర్కొనే విధానం, ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకునేందుకు అవసరమైన నైపుణ్యాలు, కెరీర్‌లో ముందుకు సాగేందుకు అనుసరించాల్సిన పద్ధతులపై విద్యార్థినులకు పలు మెలకువలను వివరించారు. భవిష్యత్తులో విద్యార్థినుల నైపుణ్యాభివృద్ధికి టాస్క్ ఆధ్వర్యంలో మరిన్ని శిక్షణా తరగతులు నిర్వహిస్తామని తెలిపారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్. పాండురంగ శర్మ, వైస్ ప్రిన్సిపాల్ వహీదా పర్యవేక్షణలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో టాస్క్ కో-ఆర్డినేటర్ శ్రావ్య శ్రీ (కామర్స్ విభాగం) అధ్యాపక బృందం, విద్యార్థినులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ కూలినా.. ఎన్‌హెచ్ఏఐకి పట్టింపేది?

**నెల రోజులుగా ఇదే దుస్థితి..**

**ప్రమాదం పొంచి ఉన్నా స్పందన కరువు**




**ఆసిఫాబాద్ ఆగస్టు 19 ప్రజా జ్యోతి** కొమురంభీం ఆసిఫాబాద్ వాంకిడి మండల కేంద్రంలోని ఆశ్రమ ఉన్నత పాఠశాల ఎదుట జాతీయ రహదారిపై డ్రైనేజీ కూలిపోయి నెల రోజులు గడుస్తున్నా ఎన్‌హెచ్ఏఐ అధికారులు పట్టించుకోవడం లేదని సీపీఐ మండల కార్యదర్శి కోదురూపాక మహేష్ ఆరోపించారు. నెల రోజుల క్రితం ఓ లారీ డ్రైనేజీపై పడటంతో అది పూర్తిగా ధ్వంసమైందని తెలిపారు. దీంతో నిత్యం విద్యార్థులు, బాటసారులు, వాహనదారులు ప్రమాదకర పరిస్థితుల్లో రాకపోకలు సాగిస్తున్నారని పేర్కొన్నారు.రాత్రివేళల్లో కూలిపోయిన డ్రైనేజీ కనిపించక వాహనాలు అదుపుతప్పే ప్రమాదం ఉందని మహేష్ ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులు వెంటనే స్పందించి క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టాలని డిమాండ్ చేశారు. ధ్వంసమైన డ్రైనేజీని పునర్నిర్మించి ప్రమాదాలను నివారించాలని కోరారు. మరమ్మతులు పూర్తయ్యే వరకు ప్రమాద సూచికలు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి వాహనదారులను అప్రమత్తం చేయాలని సూచించారు.

# ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాల అభివృద్ధికి, బోధన మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక చర్యలు

**విద్యార్థులకు ఆంగ్ల మధ్యంలో వారికి అర్థమయ్యే రీతిలో బోధించి ఆంగ్లంలో పట్టు సాధించేలా నాణ్యమైన విద్యను అందించాలి**

**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ కె.హరిత:బిబి**




**ఆగస్టు19,సిర్పూర్ (టి) కానిస్టెన్సీ కరస్పాండెంట్ ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) నియోజక వర్గంలోని సిర్పూర్ కాగజ్నగర్ మండలంలో ఉన్న ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన నిర్వహణ కమిటీ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా పాలనాధికారి కే. హరిత ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాల అభివృద్ధికి, విద్యార్థులకు అందిస్తున్న బోధన, మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె. హరిత మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాల గిరిజన పిల్లల భవిష్యత్తును బంగారుమయంగా మార్చే విద్యాలయమని తెలిపారు. విద్యార్థులు గ్రామీణ, మారుమూల ప్రాంతాల నుండి ఎక్కువగా ఉన్నారని, స్టేట్ సిలబస్ నుండి సి.బి.ఎస్.ఈ. సిలబస్ కు మారి క్రమంలో కొంత ఇబ్బంది ఉంటుందని, విద్యార్థులకు ఆంగ్ల మాధ్యమంలో వారికి అర్థమయ్యే రీతిలో బోధించి ఆంగ్లంలో పట్టు సాధించేలా నాణ్యమైన విద్యను అందించాలని తెలిపారు. విద్యార్థులు పాఠశాలకు గైర్హాజరు కాకుండా అధ్యాపకులు పర్యవేక్షించాలని, విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులకు అందుతున్న బోధన పై ఎప్పటికప్పుడు వివరాలు తెలుసుకోవాలని అన్నారు. విద్యార్థులు మాతృభాష నుండి ఆంగ్ల మాధ్యమానికి సులభంగా మారేలా ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని, నిరంతరంగా హాజరు పర్యవేక్షించాలని, వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించాలని తెలిపారు. విద్యాలయంలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని, తరగతిలో విద్యార్థికి అనారోగ్యం ఉండి, చదువుపై దృష్టి సారించలేకపోతున్న విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారం అందించాలని తెలిపారు. విద్యాలయం అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి సచ్చిదానంద చారి, విద్యాలయ ప్రిన్సిపల్, అధ్యాపకులు, విద్యార్థులు నిర్వహణ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సిర్పూర్ పేపర్ మిల్లు లో గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తూ కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో







**చేపడుతున్న రిలే నిరాహార దీక్షకు శిబిరాన్ని సందర్శించి కార్మికులకు సంఘీభావ తెలిపి వీరి సమస్యలను జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి తీసుకువెళ్లి**

**వెంటనే కార్మిక సంఘం ఎన్నికలు జరిపించాలని కోరారు:**

**పేపర్ మిల్ కార్మికులకు అండగా ఉండి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తా ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ కార్యదర్శి బి.అదిత:**

**ఆగస్టు19,సిర్పూర్(టి) కానిస్టెన్సీ కరస్పాండెంట్ ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)నియోజక వర్గంలోని సిర్పూర్ కాగజ్నగర్ పట్టణంలో ఉన్న సిర్పూర్ పేపర్ ప్రధాన ద్వారం వద్ద మిల్లు కార్మికుల సంఘం ఎన్నికలు వెంటనే నిర్వహించాలని డిమాండ్ చేస్తూ ఎస్పిఎం కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో గత 3 నెలల నుండి చేపడుతున్న రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని సందర్శించిన ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి బి.అదిత కార్మికులకు సంఘీభావం తెలిపారు. కార్మికులతో కలిసి బుధవారం దీక్ష శిబిరంలో పాల్గొన్నారు. అనంతరం జిల్లా పర్యటనకు వచ్చిన ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావుకు కార్మికులతో కలిసి కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కార్మిక సంఘం ఎన్నికలను వెంటనే నిర్వహించేలా చర్యలు చేపట్టాలని కోరుతూ వినతి పత్రం సమర్పించారు. అనంతరం ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి బి. అదిత మాట్లాడుతూ...గత దాదాపు 91 రోజుల నుండి మిల్లు పేపర్ మిల్ కార్మికుల సమస్యలను విజేత పరిష్కారానికి తన వంతు కృషి చేయడానికి నిరంతరం కష్టపడి కలిసి పరిష్కరించడానికి వెంటనే చేస్తానని కార్మికులకు హామీ ఇచ్చారు.91 రోజుల నుంచి కార్మికులు సమ్మె చేస్తున్న యాజమాన్యం కనుకరించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మిక సంఘాల నాయకులతో కలిసి మంత్రి జూపల్లి కృష్ణారావుకు అధిత వినతిపత్రం సమర్పించారు. కార్మికుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలని ఆమె కోరారు.ఈ సందర్భంగా ఈ సందర్భంగా జుపల్లి కృష్ణారావు మాట్లాడుతూ ఇట్టి సమస్యను కార్మిక శాఖ మంత్రి అయినా వివేక్ వెంకట్ స్వామితో మేము అందరం మాట్లాడుకొని సంబంధిత అధికారులను పిలిపించుకోని సమస్య పరిష్కర మార్గం చూపే విదంగా చర్యలు తీసుకుటాని అన్నారు. కార్మికుల హక్కులు, న్యాయమైన డిమాండ్ల సాధన కోసం అవసరమైన స్థాయిలో తన వంతు కృషి కొనసాగిస్తానని ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బి.అధిత తెలిపారు.కార్మిక సంఘం నాయకులతో కలసి అధిత మంత్రి జూపల్లి కృతజ్ఞతలు తెలిపారు.

## ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఆర్థిక అక్షరాస్యత కేంద్ర్రాల (వీడ్స్ నిర్వహణ) సిఎఫ్ఎల్ గోడ ప్రతులను విడుదల చేసిన

**జిల్లా ఎల్డిఎం ఉప్పల్ కుమార్ ధామ్ ధాన్యం ధామ్,డిపిఓ రమేష్**





**ఆగస్ట్19,సిర్పూర్(టి) కానిస్టెన్సీ కరస్పాండెంట్ ప్రజాజ్యోతి:** ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఆర్థిక అక్షరాస్య కేంద్రాల (విడ్స్ నిర్వహణ) గోడ ప్రతులను బుధవారం రోజున లీడ్ బ్యాంక్ కార్యాలయంలో జిల్లా ఎల్డిఎం ఉత్పల్ కుమార్ ధాం మరియు జిల్లా పంచాయతీ కార్యాలయంలో డిపిఓ రమేష్ లు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామస్థాయిలో బ్యాంకు సేవలు, ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ పేమెంట్స్, సైబర్ మోసాలపై మరింత విస్తృతంగా అవగాహన చేపట్టాలని అన్నారు. గ్రామస్థాయిలో నిరంతరం సిఎఫ్ఎల్ కౌన్సిలర్స్ ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని అన్నారు. సిఎఫ్ఎల్ ద్వారా అందించే సేవలను గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంక్ కార్యాలయం అధికారి పాపయ్య, మావల సిఎఫ్ఎల్ కౌన్సిలర్ కమలాకర్, భూమన్న, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మట్కా నిర్వహిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్న కాగజ్ నగర్ రూరల్ పోలీసులు

**నిందితుడి వద్ద నుండి 3 మొబైల్ ఫోన్ లు,1ప్రింటర్,ప్రింటర్ పేపర్ లు,రూ"1,000 నగదుతో పాటు మట్కా కు సంబంధించిన పత్రాల స్వాధీనం**

**కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ఎస్ఐ సందీప్:బి**



**ఆగస్ట్19,సిర్పూర్ (టి) కానిస్టెన్సీ కరస్పాండెంట్ ప్రజా జ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)నియోజక వర్గంలోని సిర్పూర్ కాగజ్నగర్ మండలం చింతగూడ గ్రామంలో మట్కా నిర్వహిస్తున్నట్లు అందిన పక్క సమాచారం మేరకు కాగజ్నగర్ రూరల్ పోలీసులు తనిఖీ చేపట్టగా చింతగూడ గ్రామ పరిధిలో మట్కా నిర్వహిస్తున్న వ్యక్తిని పట్టుకొని అదుపులో తీసుకున్నామని ఎస్సై సందీప్ తెలిపారు. అనంతరం నిందితుడి వివరాలు వెల్లడించారు. కోయవాగు గ్రామానికి చెందిన షేక్ సిరాజ్ బాబాగా ధ్రువీ కరించారు. నిందితుడి వద్ద నుండి మూడు మొబైల్ ఫోన్లు, ఒక ప్రింటర్, ప్రింటర్ పేపర్ల, వేయి రూపాయల నగదుతో మట్కా కు సంబంధించిన పత్రాలను పొదినం చేసుకున్నామని ఎస్సై సందీప్ తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ సందీప్ తెలిపారు. అనంతరం ఎస్సై సందీప్ మాట్లాడుతూ.. గ్రామంలో ఎవరైనా అక్రమ కార్యకలాపాలు మట్కా,జూదం నిర్వహించిన, ఆడిన వారిపై చట్టపరంగా కఠిన చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఎస్సై సందీప్ హెచ్చరించారు. చట్ట విరుద్ధ కార్యకర్తలపై సమాచారం ఉంటే ప్రజలు నిర్భయంగా పోలీసులకు తెలియజేయాలని సూచించారు.

## తెలంగాణలో నిరుద్యోగులకు ఊరట వయోపరిమితి రెండేళ్లు పెంపు!

**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలో యూనిఫామ్ ధరించి సమాజానికి సేవ చేయాలనే లక్షల మంది నిరుద్యోగ యువతకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత కీలకమైన నిర్ణయంతో భారీ ఊరటనిచ్చింది. గత కొంతకాలంగా నోటిఫికేషన్ల ఆలస్యం, కరోనా తదనంతర పరిణామాల వల్ల వయసు మించిపోయి ఆందోళన చెందుతున్న అభ్యర్థుల విన్నపాలను ప్రభుత్వం సానుకూలంగా మన్నించింది. ఈ క్రమంలోనే వివిధ యూనిఫామ్ సర్వీసెస్ శాఖల్లో డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ పోస్టులకు గరిష్ట వయోపరిమితిని అదనంగా మరో రెండేళ్లు పెంచుతూ అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన తాజా జీవో నెంబర్ 122 ప్రకారం రాష్ట్రంలోని ఏడు ప్రధాన యూనిఫామ్ శాఖల్లో ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులకు వయోపరిమితి సడలింపు లభించనుంది. ఇప్పటికే మే 18, 2026 నుంచి ప్రభుత్వం ఐదేళ్ల వయోపరిమితి పెంపును అమలు చేస్తోంది. ఇప్పుడు దానికి అదనంగా మరో రెండేళ్లు జోడించడంతో అభ్యర్థులకు లభించే మొత్తం వయోసడలింపు ఏకంగా 7ఏళ్లు చేరింది. దీని వల్ల వయసు పైబడి పోటీకి దూరమవుతున్న వేలాది మంది అభ్యర్థులకు మళ్లీ ప్రాణం పోసినట్టు అయ్యింది.ఈ వయోపరిమితి పెంపు వర్తించే ప్రధాన శాఖలు ఏంటంటే... తెలంగాణ పోలీస్ శాఖ అయిన సివిల్ ఎస్‌ఐ కానిస్టేబుల్, ఏఆర్, టీఎస్ఎస్పీ , కమ్యూనికేషన్స్ పోస్టులకు వర్తిస్తుంది. అగ్నిమాపక శాఖలోని ఫైర్‌మెన్, స్టేషన్ ఫైర్ ఆఫీసర్స్ పోస్టులకు ఇది అమలు అవుతుంది. జైళ్ల శాఖ డిప్యూటీ జైలర్, వార్డర్ పోస్టుల్లో వర్తింపజేస్తారు. స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్, ఎక్సైజ్ శాఖ, రవాణా శాఖ, అటవీ శాఖలోని ఉద్యోగాలకు కూడా వర్తింపజేస్తారు.

**ఎప్పటి నుంచి అమల్లోకి వస్తుంది?**

ఈ వయోపరిమితి పెంపు నిర్ణయం కేవలం భవిష్యత్‌లో వచ్చే నోటిఫికేషన్లకే పరిమితం కాదు. ప్రస్తుతం రాష్ట్రంలో కొనసాగుతున్న పోలీస్ నియామక ప్రక్రియకు కూడా ఈ ఏడేళ్ల సడలింపు వర్తిస్తుందని ప్రభుత్వం తన ఉత్తర్వుల్లో స్పష్టంగా పేర్కొంది. దీంతో ఇప్పటికే అప్లై చేయలేకపోయిన అభ్యర్థులకు మళ్లీ దరఖాస్తు చేసుకునేందుకు తెలంగాణ రాష్ట్ర పోలీస్ నియామక మండలి అవకాశం కల్పించే అవకాశం ఉంది. ప్రభుత్వ నిర్ణయంతో సామాన్య కేటగిరీ అభ్యర్థులతోపాటు రిజర్వేషన్ వర్గాల వారికి కూడా గరిష్ట వయస్సు గణనీయంగా పెరిగింది.

| ఉద్యోగ హోదా | బేసిక్ వయోపరిమితి | పాత సడలింపు | కొత్త సడలింపుతో కలిపి ఎంత | కొత్త గరిష్ట అర్హత వయసు |
|---|---|---|---|---|
| పోలీస్ కానిస్టేబుల్ | 22 ఏళ్లు | 27 ఏళ్లు | +7 ఏళ్లు | 29 ఏళ్లు |
| సబ్ఇన్స్పెక్టర్ | 25 ఏళ్లు | 30 ఏళ్లు | +7ఏళ్లు | 32 ఏళ్లు |
| ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ | 31 ఏళ్లు | 36 ఏళ్లు | +7ఏళ్లు | 38 ఏళ్లు |

ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు పై పేర్కొన్న ఏడేళ్ల సడలింపుతోపాటు వారి కేటగిరీకి వర్తించే అదనపు 5 ఏళ్ల మినహాయింపు కూడా అందుబాటులో ఉంటుంది. దీని వల్ల రిజర్వేషన్ అభ్యర్థులకు కానిస్టేబుల్ పోస్టులకు గరిష్టంగా 34 ఏళ్ల వరకు, ఎస్ పోస్టులకు 37 ఏళ్ల వరకు పోటీ పడే అవకాశం లభిస్తుంది.

## రాజగోపాల్ రెడ్డి కొత్త పార్టీనా.. కాంగ్రెస్ పై తిరుగుబాటా

**నల్గొండ :** తెలంగాణ కాంగ్రెస్ రాజకీయాల్లో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేసిన సంచలన వ్యాఖ్యలు మరోసారి పెద్ద దుమారాన్నే రేపాయి. బయట నుంచి వచ్చిన నాయకుల పెత్తనం ఎక్కువైంది , రాజకీయాలను మార్చే శక్తి నాకుంది అంటూ ఆయన చేసిన కామెంట్లు, కొత్త పార్టీ పెడతారా లేక స్వపక్షంపైనే తిరుగుబాటా అనే ఉత్కంఠను రేకెత్తించాయి. కాంగ్రెస్‌లో దశాబ్దాలుగా జెండా మోసిన అసలైన కాంగ్రెస్ నాయకులను, తెలంగాణ ఉద్యమకారులను పక్కనపెట్టి ఇతర పార్టీల నుంచి వచ్చిన వారికి కీలక పదవులు కట్టబెడుతున్నారని రాజగోపాల్ రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. ముఖ్యంగా సీమాంధ్ర కాంట్రాక్టర్ల చెప్పుచేతల్లో ప్రభుత్వం నడుస్తోందని ఆయన వ్యాఖ్యానించడం నేరుగా రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని ప్రశ్నించడమే. కేబినెట్ విస్తరణ ఆలస్యం కావడం, తన కీలక అనుచరులకు ప్రాధాన్యత దక్కకపోవడం

## కమలంలో భారీ పెరుగుతున్న ఆశవాహులు11

**హైదరాబాద్ :** గతేడాది ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అనూహ్య విజయాలు నమోదు చేసి అధికార కాంగ్రెస్, ప్రధాన ప్రతిపక్షం బీఆర్‌ఎస్‌లకు గట్టి ఝలక్ ఇచ్చిన భారతీయ జనతా పార్టీ.. రాబోయే ఎమ్మెల్సీ పోరుకు సిద్ధమవుతోంది. నల్గొండ?వరంగల్?ఖమ్మం, మహబూబ్‌నగర్?రంగారెడ్డి?హైదరాబాద్ పట్టభద్రుల నియోజకవర్గాల్లో పట్టు నిలుపుకోవాలని బీజేపీ రాష్ట్ర నాయకత్వం పావులు కదుపుతోంది. అయితే ఎన్నికల వ్యూహాల కంటే ముందే పార్టీలో టికెట్ల లొల్లి, అంతర్గత కుమ్ములాటలు తెరపైకి రావడం కాషాయ శిబిరంలో కాకరేపుతోంది.గత ఏడాది కరీంనగర్ మెదక్ నిజామాబాద్?ఆదిలాబాద్ పట్టభద్రుల స్థానం నుంచి చింతపండు అంజిరెడ్డి, అలాగే మెదక్?కరీంనగర్?ఆదిలాబాద్?నిజామాబాద్ ఉపాధ్యాయ స్థానం నుంచి ఎం. కొమరయ్య ఘన విజయం సాధించి పార్టీ కేడర్‌లో కొత్త ఉత్సాహాన్ని నింపారు. అయితే, ఆ ఎన్నికల అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ నుంచే మొదలైన అంతర్గత అసంతృప్తి ఇప్పుడు తాజా ఎమ్మెల్సీ పోరులో మరింత తీవ్రరూపం దాలుస్తోంది. పార్టీలో ఏళ్ల తరబడి పనిచేస్తున్న సీనియర్లకు ప్రాధాన్యమివ్వాలా లేక ఇతర పార్టీల నుంచి వచ్చిన తాజా నేతలకు అవకాశం కల్పించాలా? స్థానిక నేతలకు ఇవ్వాలా లేక బయటి వ్యక్తులను రంగంలోకి దించాలా? అన్న రెండు ప్రధాన ప్రశ్నలు నాయకత్వాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి.మహబూబ్‌నగర్?రంగారెడ్డి?హైదరాబాద్ స్థానం బీజేపీకి ప్రతిష్టాత్మకంగా మారింది. దాదాపు ఆరు లక్షల మంది ఓటర్లు ఉన్న ఈ నియోజకవర్గంలో అగ్రవర్ణాలు, పట్టణ విద్యావంతులే బీజేపీకి ప్రధాన బలం. ప్రస్తుతం ఇక్కడ మాజీ ప్రధాని పీవీ నరసింహారావు కుమార్తె సురభి వాణీదేవి 2021లో బీఆర్ఎస్ నుంచి గెలిచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఈ స్థానాన్ని గతంలో అంటే 2015లో నాటి బీఆర్ఎస్ హవాలోనూ గెలుచుకున్న ప్రస్తుత రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు.. ఆ తర్వాతి ఎన్నికల్లో వాణీదేవి చేతిలో స్వల్ప తేడాతో ఓటమిపాలయ్యారు.ఈసారి ఇక్కడి నుంచి పీవీ నరసింహారావు మనవడు, రాష్ట్ర బీజేపీ అధికార ప్రతినిధి ఎన్.వి.సుభాష్ బరిలోకి దిగాలని భావిస్తున్నారు. అమెరికాలో పీజీ ఇంజనీరింగ్ చదివిన విద్యావంతుడిగా, పార్టీ సంస్థాగత బలోపేతానికి పనిచేసిన నాయకుడిగా ఆయన తన వాదనను బలంగా వినిపిస్తున్నారు. మరోవైపు పార్టీ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు, న్యాయవాది ఎస్. మల్లా రెడ్డి కూడా ఎప్పటినుంచో పార్టీని నమ్ముకున్న విధేయుడిగా తనకు అవకాశం ఇవ్వాలని పట్టుబడుతున్నారు. అయితే, సమీకరణాలు మారితే స్వయంగా రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావే మళ్లీ బరిలోకి దిగే అవకాశాలున్నాయని లేదా అనూహ్యంగా మరొకరి పేరు తెరపైకి వచ్చినా ఆశ్చర్యం లేదని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.నల్గొండ?వరంగల్?ఖమ్మం పట్టభద్రుల నియోజకవర్గంలోనూ టికెట్ కోసం తీవ్ర పోటీ నెలకొంది. సీనియర్ నాయకులు ఎస్. ప్రకాశ్ రెడ్డి, జి. మనోహర్ రెడ్డి, జి. ప్రేమేందర్ రెడ్డి, కాసం వెంకటేశ్వర్లు టికెట్ రేసులో ఉన్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు కె.లక్ష్మణ్, రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావులతో కూడిన కమిటీ అభ్యర్థుల పేర్లను పరిశీలించి హైకమాండ్ ఆమోదానికి పంపనుంది.ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపు గుర్రాలకే టికెట్లు కేటాయిస్తామని పార్టీ అధిష్ఠానం చెబుతున్నప్పటికీ, గ్రూపు రాజకీయాలు, లాబీయింగ్ అధిపత్యం ప్రదర్శిస్తున్నాయి.

## స్వచ్ఛ ఆటో కార్మికుల డిమాండ్

**మేడ్చల్ :** కాప్రా లోస్వచ్ఛ ఆటో కార్మికుల సమస్యలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలనే డిమాండ్లు వినిపిస్తున్నాయి. ప్రజల ఇళ్ల నుంచి ప్రతిరోజూ చెత్తను సేకరిస్తూ నగర పారిశుద్ధ్యంలో కీలక పాత్ర పోషిస్తున్న కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని వారు కోరుతున్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ రూల్స్?2026 అమలుపై స్పష్టత ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నారు. రాంకీ సంస్థను వెంటనే రద్దు చేసి కార్మికుల ఉద్యోగ భద్రతను కాపాడాలని కోరుతున్నారు.ప్రజల ఇళ్ల నుంచి నిత్యం చెత్తను సేకరిస్తూ నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తున్న స్వచ్ఛ ఆటో కార్మికులు తమ సమస్యలను ప్రత్యేక లా కమిషన్ ను ఏర్పాటు చేసి ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతున్నారు.

## కోర్టు ఆదేశాల ఉల్లంఘన.. జైలుకు తరలింపు



**కెరమెరి ఆగస్టు 19 ప్రజా జ్యోతి**కోర్టు ఆదేశాలను పాటించకుండా నిర్ణీత తేదీన న్యాయస్థానానికి హాజరు కాని నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేసి జైలుకు తరలించారు. కెరమెరి గ్రామానికి చెందిన పటాన్ తయబ్ ఖాన్‌పై కెరమెరి పోలీస్‌స్టేషన్ పరిధిలో నమోదైన కేసు ప్రస్తుతం న్యాయస్థానంలో విచారణలో ఉంది. ఈ కేసులో నిందితుడికి కోర్టు సమన్స్ జారీ చేసి నిర్ణీత తేదీన హాజరు కావాలని ఆదేశించింది. అయితే ఆయన కోర్టుకు హాజరు కాకపోవడంతో న్యాయస్థానం నాన్ బెయిలబుల్ వారెంట్ (ఎన్‌బీడబ్ల్యూ) జారీ చేసింది. కోర్టు ఆదేశాల మేరకు పోలీసులు పటాన్ తయబ్ ఖాన్‌ను అదుపులోకి తీసుకుని, తదుపరి న్యాయపరమైన చర్యల కోసం జైలుకు తరలించారు. కోర్టు నుంచి సమన్స్ లేదా ఇతర ఆదేశాలు అందిన ప్రతి ఒక్కరూ నిర్ణీత తేదీ, సమయానికి న్యాయస్థానానికి హాజరు కావాలని పోలీసులు సూచించారు. కోర్టు ఆదేశాలను నిర్లక్ష్యం చేస్తే చట్టపరమైన పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని తెలిపారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తి నేటి యువత కు ఆదర్శంగా నిలవాలి

**పాపన్నగౌడ్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి**

**ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి బి.ఆదిత:**




**ఆగస్ట్19, సిర్పూర్ (టి) కానిస్టేన్సీ కరస్పాండెంట్ (ప్రజాజ్యోతి):** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని పురస్కరించుకొని అట్టి సందర్భంలో బుధవారం ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి బి. అధిత మాట్లాడుతూ.. వీర యోధుడు బహుజనుల ఆత్మగౌరవ ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారమే లక్ష్యంగా నిరంతరం కృషి చేశారని వారి సేవలను కొనియాడారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. సామాజిక సమానత్వం ఆత్మగౌరవం కోసం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చేసిన పోరాటం ఆయన ధైర్య సహకారాలు ప్రజల కోసం చేసిన త్యాగాలు నేటి యువతరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆయన ఆశయాలు పోరాట స్ఫూర్తిని భావితరాలకు అందిస్తూ సామాజిక ఐక్యతతో ముందుకు సాగాలని పిలుపు నిచ్చారు. ఎలాంటి క్లిష్ట పరిస్థితులు ఎదురైన కష్టపడి పని చేస్తూ చిన్నచిన్న లక్ష్యాలను సాధించడం ద్వారా పెద్ద లక్ష్యాలను చేరుకోవచ్చని అన్నారు. పాపన్న గౌడ్ జీవితం ద్వారా ఆత్మవిశ్వాసం సమిష్టి కృషి ఉంటే మంచి ఫలితాలు సాధించవచ్చనే సందేశం లభిస్తుందని పేర్కొన్నారు. మహనీయుల ఆశయాలు ఆచరణాత్మక విధానాలు భావితరాలకు తెలియజేసిన ప్రభుత్వం జయంతి వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహించడం అభినందనీయమని ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి బి. అదిత అన్నారు.